
వెల కట్టలేని
మీ ఆనందానికి
15 రూపాయలు
ఓ లెక్కేనంటారా?
స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...
హాస్యానందం
సంపూర్ణహాస్య మాస పత్రిక
అక్టోబర్-2013
₹15/-
మోడ్రన్ పెళ్ళికూతురు
60 కార్టూన్లు...
10 కథలతో...
'నేటి పెళ్ళిళ్ళు'
ప్రత్యేక సంచిక
ఏమేవ్!.. పెళ్ళికెళ్ళొస్తా!..
ఓకే! త్వరగా వచ్చేయండి!
mohan PUBLICATIONS
Mohanpublication.com
మోహన్ పబ్లికేషన్స్
రాజమహేంద్రవరం - 533101.
grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

మోడ్రన్ మ్యాచెస్


పెళ్ళి కూతురు బ్యూటీ పార్లర్ కెళ్ళి లేటయిందట.. ఆమె చెల్లెల్ని పెళ్ళి చేసుకుని హడావిడిగా అమెరికా వెళ్ళిపోయాట్ట పెళ్ళి కొడుకు!!


రూపేష్‌కి నాకూ నిన్న మార్నింగ్ మ్యారేజ్ అయిన మాట నిజమే గానీ సాయంత్రం బ్రేకప్ అయింది!!


ఇద్దరికీ ఈ పెళ్ళి ఇష్టం లేదని ముందే చెప్పి చావొచ్చుగా!!


రాజేష్ వెడ్డింగ్ రిక్వెస్ట్ పంపాడు నేను యాక్సెప్ట్ చేశాను.. చాల్దా ఇంకా పెళ్ళేంటి నాన్సెన్స్!!


naagisetty..
ధీరజ


జరిగిందేదో జరిగింది.. ఒక పని చేద్దాం విశాల భావాలు కలిగి నాకు తెలిసిన ఒకతనున్నాడు.. ఆ సంబంధం చూద్దాం!!?

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

అక్టోబర్-2013 ✦ సంపుటి-10 ✦ సంచిక-6

Publisher&Editor	:	Ramu.P
Chief Artist	:	A.Dayakar
Cartoon Editor	:	A.V.M
Full Pillar	:	Bnim
Abroad Promoter	:	V. Pavan Kumar, USA
Well Wishers	:	Tanikella Bharani Jaydev Mallik Sanku
Designing	:	Creative Graphix
Creative Team	:	Tumbali Sivaji T.Chandra Sekhar Rampa P.V.Narayana Ramsheshu P.Priyatham Mallikarjun.U
Address	:	HASYANANDAM, #8-215/4, Near Ramalayam, Po:YERRABALEM Pin 522 503, Mangalagiri Mandal, Guntur dist.
Ph	:	**9849630637**

email: **hasyanandam @yahoo.com**



హాయ్... సానందంగా...

'**జీవిత భాగస్వామి**' అన్న మాటలోంచి 'భాగస్వామ్యం'ను సార్ధకం చేస్తూ నేడు 'అగ్రిమెంట్' పెళ్ళిళ్ళు పెరిగిపోతున్నాయి.

ప్రేమించి, పెద్దలకు చెప్పి పెళ్ళిచేసుకునేవారు కొందరైతే... కనిపెంచిన తల్లి దండ్రులను 'మోసం' చేస్తూ... ప్రేమించుకునే నేటి యువత మరీ ప్రమాదకరం. వారి ఆనందాలు... సుఖాల కోసం 'అయిన వారిని' మోసం చేయటం వారి 'పద్ధతి' అయిన ప్పుడు... పెళ్ళయ్యాక కూడా భవిష్యత్‌లో 'కంఫర్ట్' కోసం 'ఒకర్నొకరు' మోసం చేయరనే గ్యారంటీ ఉండదు.

పెళ్ళికి మొదటి మెట్టు నమ్మకం! అది నేటి యువతలో లేక పోవడం వలనే ఇన్ని'ఫెయిల్యూర్స్'.

ఇక పెద్దల విషయానికొస్తే- చూసిన సంబంధం ఎవరైనా చెడ గొట్టేస్తారేమో అనే అనుమానంతో హడావిడిగా సంబంధం కుదుర్చుకుని; వివాహవ్యవస్థని ఎవరికనుగుణంగా వాళ్ళు మార్చే సుకోవటం వల్లనే ఇప్పుడు చాలా పెళ్ళిళ్ళు సంవత్సరంలోపే పెటాకులైపోతున్నాయి.

డబ్బున్న వాళ్ళింట్లో అమ్మాయి సుఖ పడుతుందనే ఒకే ఒక కారణం వలన 'డాక్యుమెంట్లు' చూస్తున్నారు గానీ... అబ్బాయి 'కాండక్ట్' సర్టిఫికెట్లు పట్టించుకోవటం లేదు.

కోరికలు ఉండొచ్చుగానీ మరీ వెయ్యికి ఒకరి దగ్గర సాకారం అయ్యేవి అయితే ఆ 'సంబంధం' సేఫ్టీ కాదు.

ఇప్పుడు 'కుటుంబం' అంటే భార్యభర్తలే... అనుకుంటూ ఇద్దరే అందరికీ దూరంగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య భావవ్యక్తీకరణ సరిగ్గా లేకపోవటం వలన చిన్న చిన్న అపోహాలే అపార్థాలకు దారి తీస్తున్నాయి. ఆ సమస్యలని పరిష్కరించే వారు అందు బాటులో ఉండటం లేదు.

ఒకరినొకరు అర్థం చేసుకుంటూ... ఎక్కువ తక్కువలు లెక్కలు వేయకుండా... ఇద్దరం ఒకటే... అనుకుంటూ సాగే దాంపత్యం ఎప్పటికీ 'ఎవర్ గ్రీన్' దాంపత్యం అవుతుంది.

ఈ సంచిక కోసం రచనలు, కార్టూన్లు పంపిన హాస్యానందం ఆప్తులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు.


అందరూ హాయిగా...ఆనందగా ఉండాలని కోరుకుంటూ...

-రాము.పి


(ఎడిటర్)


Smile in Every Page... Satisfaction in Every Smile

ఎక్కడ ఏ నవ్వులున్నాయో....



ముఖచిత్రం:
తమన్న








ఆ టాపిక్ ఈ కార్టూన్	జయదేవ్	-4
మనవాళ్ళు	ఏవీయమ్	-5
గోకాల్సినప్పుడు గోకకుండా...	రాము.పి	-6
మల్లిక్కామెడీ కథలు	మల్లిక్	-8
హైటెక్ పెళ్ళి సందడి		-11,33,43
హాస్యచంద్ర-001	కంధ్లకుంట శరత్ చంద్ర	-12
వెర్రినాగన్న	నాగ్రాజ్	-14
పెళ్ళింటో మజ్జిగ	కోనె నాగ వెంకట ఆంజనేయులు	-16
పెళ్ళిసందడి	రాగతి పండరి	-19
మేరేజ్ టుడే	గంగాధర్ వడ్లమన్నాటి	-20
పబ్లిక్ టాక్	చంద్రశేఖర్ త్యాడి	-23
మీ ప్రేమ పవరెంత?		-24
పెళ్ళిఫొటో	ఎ.విజయలక్ష్మిరాజు	-26
నీ పథకం పసిడి కాను	ఎస్.లోవరాజు	-30
మీ యింట్లో పెళ్ళికి ఏంటి స్పెషాలిటీ?	డా॥వై.దివాకర్	-34
కాయ్..కాయ్... బెండకాయ్	ఎన్.వి.ఎస్.నాయుడు	-36
ఇరగదీసిన ఇంటర్‌నెట్	శ్రీనివాసరావు వైద్యుల	-40
సంబంధాలనికొస్తే...	వేగి నూకరాజు	-42
అమెరికా అబ్బాయి...ఆంధ్ర అమ్మాయి	ఎమ్.వి.జె.భువనేశ్వరరావు	-44
కొంటె ప్రశ్నలు-తుంటరి జవాబులు	డా॥సుదర్శన్	-48

పెళ్ళిపంచ్- కంధ్లకుంట శరత్ చంద్ర

మన జనాలు ..హరగోపాల్...



కార్టూన్లు

మల్లిక్	8
జయదేవ్	4
ఏవీయమ్	5
రాగతిపండరి	19
శేఖర్	9,31,39
శివాజీ	18,35,41
రామశర్మ	7,15,18,22,29,37
కామేష్	10,43
కాశ్యప్	29,46
వాగ్దేవి	7,14,22,28,38,45
హరగోపాల్	2,25,39
భువన్	17,32
చక్రవర్తి	11,32
నాగ్రాజ్	10,14,17,31,41
జి.ఎస్.ఆర్	21,28,38,46
అరుణ్	15,25,33,45
నాగిశెట్టి	21

రీ సౌండ్....

తెలుగు పాఠకులకు అచ్చతెలుగులో అందమైన హాస్యాన్ని అందిస్తున్న హాస్యానందం టీం కి నా గ్రీటింగ్స్. రోజురోజుకి హాస్యం చచ్చిపోతుందే అనే బాధనుంచి ఈ హాస్యానందం బుక్ చదివాక కొంచెం నమ్మకం కలిగింది. ఇంకా తెలుగు హాస్యం అనగానే జుగుప్సాకరం, పెడర్థాలు రాకుండా ఇలా అచ్చమైన మల్లె పందిరి లాంటి స్వచ్ఛమైన తెలుగుమాటలతో మీలాంటి గొప్పవారి ద్వారా పుస్తకరూపంలో రావటం హర్షణీయం. ఇంత మంచి పుస్తకం ఇస్తున్న మీకు నా మనోవాక్కములు.

-ఎస్.ఎస్.వాసు, ఇంగ్లాండు

హాస్యాధిపతి, గణాధిపతి, గణనాయకుని విన్నపంతో మొదలైన సెప్టెంబర్ హాస్యానందం ఆద్యాంతం 'తన' గొప్పతనాన్ని చాటుకుంది. మల్లిక్‌లాంటి కింగ్‌లూ...సుదర్శనంలాంటిస్టార్‌లూ దర్శనమిస్తున్న ఈ పత్రికని సర్వంగ సుందరంగా వెలువరుస్తున్న మీకు అభినందనలు!

-కె.స్రవంతి,మహబూబాబాద్

హాస్యానందం... ద ఓన్లీ వన్ తెలుగు ఫన్ మెగజైన్! స్టైల్ ఆఫ్ ఇట్స్ వోన్ అండ్ క్వాలిటీ! ఒక సంచికలో ఇన్ని కార్టూన్లా... భూతద్దంతో తెలుగు పత్రికల్లో కార్టూన్లు చూస్తున్న మాకు హాస్యానందం కంటికింపుగా అందిస్తున్నా కార్టూన్లు నిజంగా మనోహరం. మీ కృషికి ధన్యవాదాలు.

-జి.గురువారెడ్డి, నంద్యాల

హాస్యానందం సెప్టెంబర్ పత్రిక చాలా బాగుంది. ముఖ్యంగా చివరి పేజీలో సుదర్శనంగారి పంచ్ డైలాగులు సూపర్బ్. ఇక మల్లిక్ కామెడీ గురించి వేరే చెప్పనక్కర్లేదు. ఆయనకు ఆయనే సాటి! పత్రిక నిండా కనిపిస్తున్న కార్టూన్లు మా మనసులని ఆహ్లాద పరుస్తున్నాయి.

-కె.భవ్య,హైదరాబాద్

ఆ టాపిక్! -ఈ కార్టూన్



'**రేప్**' చాలా సున్నితమైన టాపిక్. ఈ టాపిక్ గురించి మాట్లాడాలన్నా, రాయాలన్నా, కార్టూన్లు గీయాలన్నా ఎంతో జాగ్రత్త అవసరం.

అంటే ఈ సబ్జెక్టును మన సినిమా వాళ్ళు సర్వ సాధారణమైన రీతిలో చిత్రీకరిస్తారు. జుగుప్స కలిగిస్తారు.

మామూలు సంభాషణలో 'రేప్' పదాన్ని విరివిగా వాడేస్తారు. హీరో చేత, ముఖ్యంగా హీరోయిన్ చేత పలికించి ప్రేక్షకుడికి యిబ్బంది కలిగిస్తారు.

రేప్ సబ్జెక్టు మీద మన కార్టూనిస్టులు గీసిన చాలా వాటిల్లో అమ్మాయి బట్టలు చింపి, చర్మం మీద గాట్లుపెట్టి, రక్తం మరకలు చూపించి చేశారు. అలాంటి కార్టూనుల్లో, హాస్యం ఉండదు సరికదా రేప్ నుద్దేశించిన సందేశం గానీ, చురక గానీ వ్యక్తం కాదు. అలాంటి కార్టూన్లు పాఠకుడు మెచ్చుకోడు.

రేప్ ఒక దూరాచారం. పీడ. దాన్ని నిర్మూలించాలంటే బలమైన సంస్కరణలు అవసరం. స్త్రీని గౌరవించి, ఆమెకు పూర్తి రక్షణ ఇవ్వ గలిగిన నాడే, మానవ జాతి పూర్తి పురోగమనం, సాంఘిక, సామాజిక పరంగా సాధించిందని చెప్పుకోగలుగుతాం.

ఇందులో కార్టూనిస్టుల బాధ్యత తమవంతు తాము చేయవలసింది చాలా ఉంది. ఆ చేసేది ఎంతో జాగ్రత్తగా చేయాలి!



అశ్రునివాళి

హాస్యానందం చీఫ్ ఆర్టిస్ట్, నాకు ఆప్తమిత్రుడు దయాకర్ సతీమణి శ్రీమతి ఉమాదేవి 27.9.2013న స్వర్గస్తులయ్యారు.

వారి కుటుంబానికి హాస్యానందం టీం ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ... ఆవిడ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాము.

మిత్రుడు దయాకర్‌కు మనస్థైర్యం కలుగజేయాలని పరమేశ్వరుణ్ణి మనసారా ప్రార్ధిస్తున్నాను.

-రాము.పి



మనవాళ్ళు

ఏవిఎమ్


నీ కెలాంటి వరుడు కావాలో!
నీ నోటితోనే చెప్పు మానసా!!
సినిమా హీరో 'రాణా' లాంటి
పొడుగైన వాడు..
'ప్రభుదేవా' లాంటి
డాన్సరూ...
'ధోనీ' లాగా
పేరు ప్రఖ్యాతులు..
'జగన్' లాంటి
ఆస్తిపరుడు...
'మహేష్ బాబు' లాంటి
అందగాడూ...
'బ్రహ్మానందం' లాంటి హాస్యప్రియుడూ..
'మన్మోహన్' లాగా చెప్పినమాట
వినేవాడూ..
ఇంకా...
ఇంకా...
ఇక చాలమ్మా!.. వస్తా!!
AVM




గోకాల్సినప్పుడు గోకకుండా...

రాము.పి

అది సిటీసెంటర్‌లో కాస్ట్లీ కల్యాణమండపం.

రంగురంగుల బల్బులతో వెలిగిపోతూ... సర్వాంగ సుందరంగా ముస్తాబై ఉందా భవనం.

'ఆహ్వానం' అన్న పెద్ద అక్షరాలతో 'వెల్‌కమ్' బ్యానర్ దర్శనమిచ్చింది.



లోపలికి అడుగు పెట్టిన నాకు ద్వారం దగ్గర అందమైన అమ్మాయి నా చేతిలో ఓ గులాబీ పువ్వు పెట్టింది.

వెంటనే పక్కనున్న అమ్మాయిని 'గోకింది'. ఆ అమ్మాయి నాలుక కరుచుకుని నా చేతిలో 'డ్రింక్ బాటిల్' పెట్టింది.

థ్యాంక్స్ చెప్పి లోపలికి నడిచాను.

ఎదురుగా స్టేజి మీద 'భార్యభర్తలు' సింహాసనం మీద ఆసీనులై ఉన్నారు.

వరుసగా పేర్చి ఉన్న కుర్చీలను ఎవరికనుగుణంగా వాళ్లు ఎదురెదురుగా మార్చుకుని కబుర్లతో బిజీగా ఉన్నారు.... ఎందుకొచ్చారో కూడా మరచిపోయి.

ఓ నలుగురు కూర్చున్న గుంపు దగ్గరకు వెళ్ళాను. నన్ను చూడగానే వాళ్ళలో ఒకడు పక్కతని తొడమీద 'గోకాడు'. సడన్‌గా వాళ్ళ సంభాషణ ఆగిపోయింది. వాళ్ళ గుసగుసలు సీక్రెటేమో అనుకొని ముందుకు కదులుతున్న నాకు మరో గుసగుస గుంపు కనిపించింది.

మెల్లగా అక్కడకు చేరాను.

"అయితే అమ్మాయి ప్రేమవిషయం తెలిసి సడన్‌గా ఇలా అరేంజ్...." నన్ను చూసి పక్కవాడు చేతి మీద గోకటంతో ఆ సంభాషణ అక్కడితో ఆగిపోయింది.

నాలో ఆతృత పెరిగిపోసాగింది... ఈ 'పెళ్ళి'కి ఏదో కథ ఉందనిపించి నాలో 'మనిషి'కి ఆ కథేంటో తెలుసుకోవాలన్న పట్టుదల పెరిగిపోయింది.

ఎదురుగా స్టేజి మీద కూర్చున్న 'జంట' మీదకు దృష్టి సారించా!

ఇద్దరు ఒకటే ఇకఇకలు...పకపకలు... అబ్బాయి కంట్లో ఏదో పడినట్లుంది. ఆ అమ్మాయి అబ్బాయి తలని పట్టుకుని, తన దగ్గరకు లాక్కుని కంటిని ఊదుతుంది.

ఎదురుగా చూస్తున్నా కాబట్టి విషయం నాకు అర్థమయింది. కానీ పక్కనున్న నాస్నేహితుడు దయానందు ఆ దృశ్యాన్ని బొమ్మ రూపంలోకి మార్చి ఇచ్చాడు. బొమ్మలో వాళ్ళేం చేసుకుంటున్నారో అని ఛీ! ఛీ! అనుకుంటున్నారు కదూ? కానీ అసలు విషయం నేను చూసిందే! మీరు మాత్రం ఒకర్నొకరు గోక్కోవద్దు!

ముసి ముసిగా నవ్వుకుంటూ ముందుకు సాగిపోయా!

కుడివైపు మూలగా మరో అయిదుగురు తలలు వంచుకుని గుసగుస లాడుకుంటున్నారు.

మెల్లగా ఓ ఛైర్‌లాగి... వాళ్ళకు దగ్గరగా కూర్చున్నాను.

"ఈ సంబంధం గురించి ఎవరికైనా చెబితే... ఇంతమంచి సంబంధం కుదిరిందని 'దిష్టి' పెట్టేస్తారని ఎవరికీ చెప్పకుండా మా

అన్నయ్య వాళ్ళే ఈ సంబంధాన్ని ఖాయం చేసుకున్నారు... అసలీ అబ్బాయి ఏం చేస్తున్నాడో... ఎక్కడ ఉంటాడో... వాళ్ళ కుటుంబ స్థితిగతులేమిటో... మాకెవరికీ తెలియదు." పెళ్ళికూతురు బాబాయి ఆక్రందన.

"అవునా!...అయినా స్వంత తమ్ముడితో కూడా...." అప్పుడే నన్ను చూసిన పక్కతని 'గోకుడు'తో అతని కంటిన్యూటి ఆగటంతో పాటు అందరూ నా వంక ఒక్కసారిగా చూసారు.

అయిపోయింది ఇక్కడ కూడా 'గోకుడు' కార్యక్రమం.


ఇక విషయం ముందుకు వెళ్ళదని నేనే లేచి ముందుకు కదిలాను.

తలెత్తి నడవాలి కాబట్టి తలెత్తి చూసాను.

అబ్బాయి(పెళ్ళికొడుకు), అమ్మాయి (పెళ్ళి కూతురు) చేయి పట్టుకుని చేతిమీద ఏదో రాస్తున్నాడు. అమ్మాయేమో కిలకిలా నవ్వుతుంది.

అసలు పెళ్ళెప్పుడో... అయిపోయి రిసెప్షన్‌లో కూర్చున్నారో... అర్ధరాత్రి జరగబోతోందో... అర్ధమవట్లేదు. ఎవరి దగ్గరకైనా వెళ్ళి కనుక్కుందామంటే నన్ను చూడగానే ఒకర్నొకరు 'గోక్కొని' గుసగుసలకు అడ్డుకట్ట వేస్తూ నన్ను శత్రువులా చూస్తున్నారు.

నా ఆప్తమిత్రుడు అర్జంట్‌గా ఊరెళుతూ ఒక ఫంక్షనుంది అంటూ– అడ్రస్ చెప్పి డబ్బిచ్చి మంచి బొకే ఒకటి కొని... నా తరఫున వాళ్ళకు విషెస్ అందజేయమని నన్ను పంపించాడు ఇక్కడికి.



మళ్ళీ వధూవరులవైపుచూపు తిప్పాను. స్టేజీ మీద సందర్భం...సమయం... ఏమీ రాసి లేదు. మరీ అంత హడావిడిగా ఈ పెళ్ళి అరెంజ్ చేసేసారా అనిపించింది.

అబ్బాయి, అమ్మాయి తొడమీద గోకి ముందుకు చేయి చూపించాడు.

అమ్మాయి కిసుక్కున నవ్వింది.

ఈలోగా తల్లిదండ్రులు,పురోహితుడు స్టేజీ మీదకు వచ్చి కార్యక్రమం జరిపే పద్ధతి చూసాక... 'ఓహో! ఇది ఎంగేజ్‌మెంట్ ఫంక్షనా' అనుకున్నాను.

ఈసారి అమ్మాయి అబ్బాయి చేతిమీద గోకుతుంది.

'గోకాల్సిన టైమ్ రాకుండానే ఇప్పట్నుంచే ఈ 'గోకుడు' కార్యక్రమాలేంటో...?' అనుకున్నాను.


నిశ్చితార్థమో...పెళ్ళో తేడా లేకుండా జరుపుకుంటున్న ఇలాంటి కార్యక్రమాలకి వచ్చేసే వాళ్ళు 'గోక్కోకుండా' ఏం చేస్తారు?


నిశ్చితార్థనికే ఇలా ఇద్దరు 'గోకేసుకుంటుంటే' ఇక పెళ్ళాయ్యాక ఈ గోకుడు' వ్యవహారం ఎలా ఉంటుందో అనుకుంటూ చుట్టూ చూసాను.

అందరూ మొహానికి'నవ్వు' ముసుగేసుకుని ఆనందంగా చప్పట్లు కొడుతున్నారు అభినందనపూర్వకంగా.

ఇంతకీ నే చెప్పొచ్చేదేమిటంటే ఈ రోజుల్లో మన శుభకార్యానికి వచ్చే వాళ్ళంతా మన 'ఆప్తులు' కారని! దేనికీ ఓ పద్ధతంటూ లేకుండా పోయిందనీనూ!

(మాహైమలత ప్రోత్సాహంతో)







మల్లిక్ కామెడీ కథలు

తిట్ల వర్షం!

"ఓసేవ్ పందీ!... ఓమారిలారా..." రంగారావు కేకపెట్టాడు.

పంది అనబడ్డ అతని భార్య కూర్మావతి ఉలకలేదు, పలకలేదు.

"ఏమిటే... పిలిస్తే వినబడ్డం లేదా పిచ్చి ముండా... డ్యాష్‌మీద తంతే మూసీ నదిలో పడ్తావ్... ఓమారిలారా బద్మాష్ దానా..."

ఈసారి మరికాస్త గట్టిగా కేకేశాడు.

కూర్మావతి నెత్తీనోరూ కొట్టుకుంటూ... వంటింట్లోంచి పరుగెత్తుకుని వచ్చింది.

"హవ్వ! హవ్వ!! ఏంటండి ఆ తిట్లు?..." లబలబ మొత్తుకుంది కూర్మావతి.

రంగారావు ఆశ్చర్యంగా కూర్మావతి వంక చూసాడు.

"నేనా? నిన్ను తిట్టానా?? ఎప్పుడూ???"

కూర్మావతి దెబ్బతిన్న మనిషిలా చూసింది.

"మీరిప్పుడు నన్ను తిట్టలేదూ?" అని అడిగింది మెల్లగా.

రంగారావు వింతగా ఆమెవంక చూసాడు.

తర్వాత బుర్రకాయ్ ఓసారి గట్టిగా విదిలించాడు.

"నా బుర్ర తిరిగిపోతూంది... నేనేంటి, నిన్ను తిట్టడం ఏమిటి? నాకంతా అయోమయంగా ఉంది... నేను ఈ మధ్య నిన్ను గమనిస్తున్నా... నేను తిట్టకపోయినా తిడ్తున్నానని ఊర్కూర్కే అభాండాలు వేస్తున్నావ్ రాస్కెల్..." మెల్లగా అన్నాడు రంగారావు బాధగా తలపట్టుకుంటూ.

"అదిగో... అదిగో... చూశారా... మళ్లీ తిట్టారు." ఉక్రోషంగా అని కాళ్లని ఎగరేస్తూ నేలని తన్నింది కూర్మావతి.

"అద్దిగో... చూశావా మళ్ళీ! తిట్టకపోయినా తిట్టానని అంటున్నావ్ కుక్కా" విచారంగా తల పట్టుకున్నాడు రంగారావ్.

"సర్లే... మీతో వాదించి లాభంలేదు... మీకేదో అయ్యింది." అంది కూర్మావతి.

ఆమె మొహం పాలిపోయి ఉంది.

"నాకేం కాలేదుగానీ... కాస్త వేడి వేడి కాఫీ పట్టుకురా ముష్టిదానా..."



కూర్మావతి ఓసారి దీర్ఘంగా నిట్టూర్చి వంట గదివైపు అడుగులు వేసింది.

"ఏయ్ పిచ్చిముండా... నిన్నే..." పిలిచాడు రంగారావు.

కూర్మావతి వెనక్కి తిరిగింది.

"ఈ గాడిద కొడుకెక్కడికి వెళ్ళాడు??" కొడుకు గురించి అడిగాడు.

"ఏమో నాకేం తెల్సూ..."

"నాకేం తెల్సంటే ఎలా?... పిల్లలు ఎక్కడికెళ్తున్నారో... ఏమేం చేస్తున్నారో తెల్సుకోవాలె పిలాస్కీ..."

"పిలాస్కీ అంటే ఏంటి?"

"ఏమో... నాకేం తెల్సు?... ఎందుకలా అడిగావ్?"

"ఇప్పుడు నన్ను పిలాస్కీ అని అన్నారుగా?"

"నేనా!? ఎప్పుడూ?!..." కళ్లు ఇంతింత చేస్కుని చూస్తూ అడిగాడు రంగారావు.

కూర్మావతి మారు మాట్లాడకుండా తనలో తాను కుమిలిపోతూ వంటగదిలోకి వెళ్ళింది.

"లాభంలేదు... ఈయన మెదడుకేదో అయ్యింది. పిలాస్కీ అట!... అదేమైనా రష్యన్ తిట్టేమో! హమ్మో... ఈయనకి తెలీకుండానే ఇతర దేశాల భాషల్లోకూడా తిట్టేస్తున్నారు" ధన్... ధన్‌మంటూ గుండెలు బాదుకుంది.

"దీపావళికి ఇంకా చాలా రోజులుండగా ఈ టపాకాయలు పేల్తున్న శబ్దం ఎక్కడినుండొస్తుందే వెర్రి పీనుగా..." హాల్లోంచి అరిచాడు రంగారావు.

అంత బాధలోనూ కూర్మావతికి నవ్వొచ్చింది.

"హబ్బ... ఊర్కోండి మీ పిచ్చి జోకులూ మీరూను... టపాకాయలు కాదూ, పాడూ కాదు... నేను గుండెలు బాదుకున్నానంతే... హి... హిహి..." వంట గదిలోంచి అతనికి సమాధానం ఇచ్చింది.

"నువ్వు గుండెలు బాదుకుంటావో బద్దలు కొట్టుకుంటావో నాకనవసరం... త్వరగా కాఫీ తెచ్చి తగలడవే పింజారీ." రంకెవేశాడు రంగారావు.

కూర్మావతి ఫటఫటా నెత్తి కొట్టుకుంది.

కూర్మావతికి ఈ మధ్య భర్త మాట్లాడే

మాటలు చెడ్డ చికాకు కలిగిస్తున్నాయ్. అతని మాటలనిండా తిట్లే.

ఎందుకో హఠాత్తుగా అలా మారిపోయాడతను. పోనీ పిచ్చెక్కిందా అంటే అదీకాదు... బాగానే ప్రవర్తిస్తాడు...

మరెందుకలా పిచ్చి తిట్లు తిడ్తున్నట్టు?

తను తిడ్తున్నట్టు అతనికే తెలీదు... అది మరీ విచిత్రం.

కూర్మావతికి ఏం చెయ్యడానికీ పాలు పోవడంలేదు.

"ఒసేవ్ తింగరి రాస్కెల్!... కాఫీ తెస్తున్నావా?" హాల్లోంచి మళ్లీ అరిచాడు రంగారావ్.

"ఆ... ఆ... తెస్తున్నా..." కలిపిన కాఫీని గ్లాసులోకి హడావుడిగా వొంచుతూ అంది కూర్మావతి.

రెండురోజుల తర్వాత కూర్మావతి పాలిట దేవుడిలా రామారావు వాళ్లింటికి వచ్చాడు.

రామారావు అంటే కూర్మావతి పెద్దమ్మ కొడుకన్నమాట!

వైజాగ్‌నుండి హైదరాబాద్‌కు ఒక ఫ్రెండు పెళ్లికని వచ్చాడు.

కుశల ప్రశ్నలు అయ్యాక అడిగింది కూర్మావతి.

"అబ్బ! ఎన్ని సంవత్సరాలైందిరా తమ్ముడూ నిన్ను చూసి...నీ చదువైపోయిందా? ఇప్పుడేం చేస్తున్నావ్?"

"చాలా సంవత్సరాలైందనే మీ అడ్రసు కనుక్కుని కష్టపడి వచ్చాను. ఇంకా చదువేంటి అదేనాడో అయిపోయింది... ప్రస్తుతం విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌లో సైకియాట్రిస్ట్‌గా పనిచేస్తున్నా" చెప్పాడు రామారావ్.

ఆ మాట వింటూనే కెవ్వుమని అరిచింది కూర్మావతి.

ఆ కేక విని రామారావ్ గదిలో కంగారుగా అటూ ఇటూ చీపురు దెబ్బతిన్న బొద్దింకలా కాస్సేపు పరుగులుతీసి, తర్వాత గోడకి జారబడి ఆయాసపడ్తూ కూర్మావతి వంక భయం భయంగా చూసాడు.

"ఏంటి తమ్ముడూ అలా పరిగెత్తావ్ గమ్మత్తుగా?" అడిగింది కూర్మావతి.

"నువ్వెందుకట్లా అరిచావ్?..." గుటకలు మింగుతూ అన్నాడు.

"నువ్వు పిచ్చి డాక్టర్‌వి కదా..."

"పిచ్చి డాక్టర్‌ని కాదు... పిచ్చాసుపత్రిలో డాక్టర్‌ని!" పళ్లు నూర్తూ అన్నాడు రామారావు.


"అదేలెద్దూ... నువ్వు పిచ్చి డాక్టర్‌వి కదా... నాకో సాయం చెయ్యాల్రా తమ్ముడూ..."

రామారావు హతాశుడయ్యాడు. కూర్మావతి వంక జాలిగా చూసాడు.


"నీకు పిచ్చి ఎప్పట్నుంచక్కా..." గుండెల దగ్గర చొక్కాని నలిపేస్కుంటూ బాధగా అడిగాడు.

ఆ మాట వింటూనే కూర్మావతి ఘొల్లున నవ్వింది.

"సాయం చెయ్యమంటున్నానంటే నా గురించి కాదు... బావగారి గురించి!"







"ఆఁ! బావకి పిచ్చెక్కిందా? ఎప్పుడు?... ఎలా?? ఎక్కడ???" ఆతృతగా అడిగాడు రామారావు.

కూర్మావతి భర్త రంగారావు గురించి, అతని తిట్ల గురించీ వివరంగా చెప్పింది.

అంతా విన్న రామారావు ఉత్సాహంగా అన్నాడు.

"అయితే ఇది బాగా స్టడీ చెయ్యాల్సిన కేసే..."

అప్పుడే డోర్ బెల్ మోగింది.

"ఆయనొచ్చినట్టున్నారు..." అంది కూర్మావతి హడావిడిగా వీధి తలుపువైపు నడుస్తూ. రామారావు ఆమె వెనకాలే వెళ్లాడు.

కూర్మావతి తలుపు తీసింది.

రంగారావు లోపలికి వచ్చి సోఫాలో కూలబడ్డాడు.

రామారావు అతని ఎదురుగా కూర్చున్నాడు.

"ఏవండీ బావగారూ... బాగున్నారా?..." అన్నాడు రామారావు.

అప్పుడు చూసాడు రంగారావు తన ఎదురుగా కూర్చుని ఉన్న రామారావుని.

"వోరి తిక్కనాకొడకా! నువ్వెప్పుడొచ్చావ్‌రా ఊర్నుండి?" సాదరంగా పలకరించాడు.

రామారావు కూర్మావతి వంక చూసి నువ్వు చెప్పింది కరెక్టే అన్నట్టు ముసిముసి నవ్వులు నవ్వుతూ బుర్రకాయ్ ఊపాడు.

"అడిగిందానికి సమాధానం చెప్పకుండా ఆ వెర్రి నవ్వులేంట్రా బద్మాష్?... డ్యామ్‌మీద తంతే విశాఖపట్నంలో పడ్తావ్..." సౌమ్యంగా అన్నాడు రంగారావు.


రామారావు కిసుక్కున నవ్వాడు.

"నేను... హి... ఇందుకే హిహి... గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి... హిహిహి... వచ్చా..."

"ఆ నవ్వులేంట్రా చిల్లర్నాకొడకా..." ఆశ్చర్యంగా అడిగాడు రంగారావు.

ఇహ తట్టుకోలేక గిలగిల్లాడిపోయాడు రామారావు.

నవ్వీ నవ్వీ అలసిపోయి కూర్మావతి వంక చూసి "నువ్ చెప్పింది నిజమేనే అక్కా... హి...



నిజమే... హిహి... బావగారికి కాస్త..."

చూపుడు వేలుని కణతకి ఆనించి అటూ ఇటూ తిప్పాడు.

ఆ రోజంతా రంగారావుతో చెడతిట్లు తిని బాగా ఎంజాయ్ చేసాడు రామారావు.

రాత్రి భోజనాలయ్యాక పక్కకి తీస్కెళ్లి రామారావుతో అంది కూర్మావతి.

"అదిరా తమ్ముడూ పరిస్థితి. నువ్వు సైకియాట్రిస్ట్‌వి కాబట్టి ఆయనెందుకలా మాట్లాడుతున్నారో కనిపెట్టి ఆయన రోగం కుదర్చాలిరా..."

"నేను రేపు మా ఫ్రెండు పెళ్ళి చూస్కుని విశాఖపట్నం వెళ్లిపోదామని అనుకున్నానుగానీ బావగారి పరిస్థితి చూస్తే ఇలా ఉంది... మరో రెండుమూడు రోజులుండి ఈ విషయాన్ని అటో ఇటో తేల్చి వెళ్తా..." అక్కకు భరోసా ఇచ్చాడు రామారావు.

ఇదివరకు లేని అలవాటు బావగారికిప్పుడు ఎలా వచ్చింది... పోనీ చెత్త సాహిత్యం ఏదైనా చదువుతున్నాడా అంటే ఇప్పుడొచ్చే కథల్లో, సీరియల్స్‌లో అన్నీ బూతులు తప్ప తిట్లు ఎక్కడుంటున్నాయ్?

కొత్త మనుషుల్తో సాంగత్యం?... చుట్టుప్రక్కల వ్యక్తుల ప్రభావం? కావొచ్చు!

ఆ మర్నాడు రంగారావుతోబాటు అతని ఆఫీసుకు వెళ్లాడు రామారావు.

అతను పనిచేసే డిపార్ట్‌మెంటులోని వ్యక్తు

లతో మాటలు కలిపాడు.

వాళ్ళందరూ మామూలుగానే మాట్లాడారు.

ఇంటిదగ్గర చుట్టుపక్కలవారితో కూడా మాట్లాడాడు. వాళ్లుకూడా మామూలుగా మాట్లాడుతున్నారు.

మరి రంగారావు అలా ఎందుకు మాట్లాడు తున్నాడు?

ఎవరి ప్రభావం అతనిమీద పడింది?

రామారావుకి అంతుపట్టలేదు.

ఆరోజు ఇంట్లో న్యూస్ పేపరుకోసం చూసాడు.

తెలుగు న్యూస్‌పేపరు ఉందిగానీ ఇంగ్లీషు న్యూస్‌పేపరు లేదు.

రామారావు ఇంగ్లీషు న్యూస్‌పేపరు కోసం కూర్మావతిని అడిగాడు.

"మా ఇంట్లో తెలుగు న్యూస్ పేపరే తెప్పిస్తాం..." చెప్పింది కూర్మావతి.

రామారావు ఆ తెలుగు న్యూస్ పేపరే తీస్కుని అటూ ఇటూ తిరగేశాడు.

పేపరు చదువుతున్న రామారావు మొహం లో రంగులు మారాయ్.

"అక్కాయ్... అక్కాయ్... పాత పేపర్లు తీస్కురా... త్వరగా..." అంటూ గావుకేక పెట్టాడు.

కూర్మావతి పాత న్యూస్ పేపర్ల కట్ట తీసు కొచ్చి రామారావు ముందు పడేసింది.

ఆ పేపర్లుకూడా అక్కడక్కడా చదివి సంతృప్తిగా నిట్టూర్చాడు రామారావు.

న్యూస్ పేపర్లనిండా తిట్లే...


ప్రైం మినిస్టర్ కాంగ్రెస్‌పాలన లేని రాష్ట్ర ముఖ్యమంత్రుల్ని తిట్టిన తిట్లు, ఆ రాష్ట్ర మంత్రులు ప్రైం మినిస్టర్‌ని తిట్టిన తిట్లు, ఒక పార్టీ వాళ్లు మరో పార్టీ వాళ్లని తిట్టిన తిట్లు, గవర్నర్ ముఖ్యమంత్రిని, ముఖ్యమంత్రి గవర్నర్‌నీ తిట్టే తిట్లు.... న్యూస్ పేపర్లనిండా తిట్లే తిట్లు.... ఆ న్యూస్ పేపర్లలోని తిట్ల ప్రభావమే రంగా రావు సున్నితమైన మెదడుమీద పడిందని రామారావుకి అర్థం అయ్యింది.

"రేపట్నుండి న్యూస్ పేపర్ తెప్పించడం మానెయ్ అక్కా... బావగారు సెటైరైట్ అయి పోతారు..." కులాసాగా నవ్వుతూ కూర్మా వతితో అన్నాడు రామారావ్.

హైటెక్ పెళ్ళి సందడి

◁చక్రవర్తి▷









కండ్లకుంట శరత్‌చంద్ర

హాస్యచంద్ర 001



"అంతే కాదేవ్! వెస్టర్న్ కమోడ్‌లోనికి మొహాన్ని పెట్టి ప్రతీ అంగుళం పరిశీలిస్తూ అతను శుభ్రపరిచే విధానాన్ని చూస్తుంటే పదికి, ఇరవై మార్కులు వేయాలనిపిస్తుంది" అన్నాడు ప్రహేళికారావు

"సరే పదండి. ఈ లోపల మనం భోజనాలు కానిద్దాం" అంది సురభి.

ప్రహేళికారావు, సురభి, సమత డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని భోజనం చేయసాగారు. దబ్బారెడ్డి రెండు బాత్రూంలను శుభ్రంగా కడిగి, ఆ తర్వాత ఒక లక్స్ సోపంతా అరగదీసి తన కాళ్ళూ, చేతులు శుభ్రపరచుకుని హాల్లోకి వచ్చాడు.

"ఏమోయ్! ఈ అంట్లన్నీ శుభ్రం చేసి తీసు కొచ్చేయ్. ఆ తర్వాత భోంచేద్దువుగాని!" చెప్పాడు ప్రహేళికారావు కంచంలో చెయ్యి కడుక్కుంటూ.

అందరూ భోజనాలు ముగించి... టి.వి ముందు కూర్చుని సినిమా చూడసాగారు.

దబ్బారెడ్డి దుఃఖాన్ని గొంతులోనే దిగమింగుకుంటూ డైనింగ్ టేబుల్ మీదున్న గిన్నెల మూతలు తెరచి చూసాడు. ఒక్క మెతుకు గానీ, ఒక్క కూరముక్క గానీ, ఒక్క రసం చుక్కగాని, అరగ్రాము పెరుగు గాని కనిపించలేదు.

తమకు మాత్రమే సరిపోయేంత వండుకుని మొత్తం ఊదేశారన్న మాట! దబ్బారెడ్డి వాటన్నింటినీ తీసుకెళ్ళి శుభ్రంగా తోమి తీసుకొచ్చి కిచెన్‌లో పెట్టాడు.

"రా బాబూ! డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చో!' చెప్పింది సురభి పైకిలేస్తూ.

దబ్బారెడ్డి వచ్చి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నాడు.

సురభి అతని ముందు పళ్ళెన్ని ఉంచింది.

ఆ తర్వాత ఫ్రిజ్ తెరచి అందులో నుండి ఓ గిన్నెను తెచ్చి వాటిలో ఉన్న ఇడ్లీలను తీసి అతని పళ్ళెంలో పెట్టి ఆవకాయ వేసింది.

వాటి వంక సీరియస్‌గా చూసాడు.

"అలా చూస్తున్నావేం బాబూ! ఈ రోజు ఉదయం చేసినవే తిను". దబ్బారెడ్డికి ఆమె మాటలేం వినిపించడం లేదు.

"... తెల్లని ఇడ్లీలలా శుభ్రపరచు... తెల్లని ఇడ్లీలలా ... ఇడ్లీలలా ..." గంటక్రితం తనను టాయిలెట్లు కడగమని ప్రహేళికారావు చెప్పిన మాటలే ఆ ఇడ్లీలను చూస్తుంటే గుర్తొస్తున్నాయి.

"వాయిక్... వాయిక్ ..." దబ్బారెడ్డి పరిగెత్తికెళ్ళి సింక్‌లో వాంతి చేసుకున్నాడు.

"ఏమిటోయ్! ఏమైనా విశేషమా?!" తన జోకుకు తానే నవ్వుకుంటూ పళ్ళికిలించాడు ప్రహేళికారావు.

"అవునండీ విశేషమే. ఉదయం మాటీవిలో ఓ దిక్కుమాలిన హీరో మొహాన్ని చూసిన వేళా విశేషం".

ప్రహేళికారావు నవ్వుతూ "సరేలే పదపద ఇడ్లీలు నీ వంక జాలిగా చూస్తున్నాయ్. వాటిని ఆరగించి , సెకండ్ రౌండ్ డ్యూటీ ఎక్కుదువుగానీ!" అన్నాడు.

అది వినగానే దబ్బారెడ్డి సింక్ పక్కనే కింద పడి గిలగిలా తన్నుకోసాగాడు.

ఈ విధంగా ప్రహేళికారావు తన లిస్టులో ఉన్న వారందరినీ, బకాసురుడు రోజుకో మనిషిని రప్పించుకున్నట్లు, రప్పించుకుని నానా చాకిరీ చేయించాడు.

బైకు బాషాతో ఇంటికి సున్నాలు వేయించాడు.

శ్రీధర్‌గాడితో నెల రోజులకు సరిపడా చేగోడీలు, కారప్పూస, కజ్జికాయలు, అరిసెలు

జరిగిన కథ: హాస్యచంద్ర ఓ ప్రైవేట్ డిటెక్టివ్. ఒక పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లో భార్య తప్పిపోతే కంగారు పడుతున్న ఒకతనికి మాస్టర్‌ప్లాన్ వేసి అతని భార్య అక్కడికి చేరుకునేట్లు చేస్తాడు హాస్యచంద్ర. ఈ సంఘటన చూసిన చాలామంది హాస్యచంద్ర ఫోన్ నెంబరు తీసుకుంటారు. ప్రహేళికారావు– తన కూతురు వెంట ప్రేమిస్తున్నామంటూ ఎవరైనా పడుతున్నారా కనిపెట్టమని హాస్యచంద్రకు ఫోన్ చేస్తాడు. ఆ కుర్రాల లిస్ట్ తీసుకొచ్చి ప్రహేళికా రావుకిస్తాడు హాస్యచంద్ర. ఆ కుర్రాలను పిలిపించి వారందరిచేత తన ఇంట్లో నానా రకాల చాకిరి చేయిస్తాడు. **–ఇక చదవండి**

చేయించాడు.

'హోటల్‌మేనేజ్‌మెంట్ కోర్సెందుకు చేసాన్రా బాబూ" అని శ్రీధర్ మొదటి సారిగా జీవితంలో ఏడ్చాడు.

శేఖర్ గాడితో, బైకుబాషా సున్నాలు వేసినపుడు తీసిన సామానంతా సర్దించాడు.

రవిగాడితో ములక్కాడలు, కాకర కాయలు, నిమ్మకాయలు, టమోటాలు, గోంగూర ఇలా దగ్గరుండి సూచన లిస్తూ, పర్యవేక్షిస్తూ మూడు నెలలకు సరిపడేలా ఐదు రకాల పచ్చళ్ళు పెట్టిం చాడు. రవిగాడికి ఆ రోజు రాత్రంతా ఆవాల పొడి, కారంపొడి, ఉప్పు కలలోకొచ్చి ఘాటెక్కించాయి.

ఎప్పటినుండో పార్టీ ఇవ్వాలనుకుం టున్న దగ్గరి బంధువులనూ, స్నేహితు లనూ, ఇరుగు పొరుగు వారినీ ఆహ్వా నించి సత్యన్నారాయణ వ్రతం చేసాడు. అయితే ఈ కార్యక్రమానికి వంట, వడ్డన, క్లీనింగూ, కడిగింగూ పనులన్నీ ఆదిత్య, కంప్యూటర్ కామేశాలతో చేయించాడు.



హైదరాబాదులోని పాతిక దాకా ఉన్న పురాతన దేవాలయాలన్నింటికీ వెళ్ళేందుకు కారు డ్రైవింగ్‌ను దేవిడ్‌తో చేయించాడు.

ఇవన్నీ కనీవినీ గ్రహించి సమత బావ బాచి గాడు ఢిల్లీకి ట్రాన్స్‌ఫర్ చేయించుకొని గౌర వంగా పారిపోయాడు.

డబ్బారెడ్డి, బైక్ బాషా, కంప్యూటర్ కామేశం ముగ్గురూ ప్రహేళికరావు ముందు నిల్చు న్నారు.

"మీ ముగ్గురూ ఫైనల్‌కు చేరుకున్నారు" చెప్పాడు ప్రహేళికరావు తన బట్టబుర్రను తడుముకుంటూ.


"చెప్పండి సార్! ఏం చేయాలి?" ముగ్గురూ ఒకేసారి అన్నారు.

బైటకైతే అన్నారు కాని లోలోపల వారికి చాలా భయంగా ఉంది.

"బట్టతలపై జుట్టు మొలిపించమంటాడో... అపార్ట్‌మెంట్ అంతా శుభ్రం చేసి రంగులు వేయమంటాడో..."

మీరు ముగ్గురూ కుర్చీల్లో కూర్చోండి" ప్రహేళికరావు చూపించాడు. ముగ్గురూ వరుసగా ఉన్న కుర్చీలలో కూర్చున్నారు. ముగ్గురికి ప్యాడ్‌లు, పెన్నులు ఇచ్చాడు. ఆ తర్వాత ప్రశ్నాపత్రాలు ఇచ్చాడు.

"ఆ పత్రాలలో... సమాధానాలు రాయడా నికి ఖాళీ స్థలం ఉన్నాయి. అరగంట టైమ్ ఇస్తున్నాను. జవాబులు రాసి ఇవ్వండి. ఇదే మీ ఫైనల్ పరీక్ష" అని గడియారం వంక చూసి... సెకన్లు ముల్లు పన్నెండు మీదకి రాగానే, "యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ!" అన్నాడు. ముగ్గురూ పరీక్ష రాయసాగారు.



వాళ్ళు పరీక్ష రాస్తున్నంతసేపూ ప్రహేళిక రావు వారి చుట్టూ సీరియస్‌గా తిరుగుతూ ఇన్విజిలేషన్ చేసాడు.

"సార్! లైఫ్‌లైన్ వాడుకోవచ్చా?" కంప్యూ టర్ కామేశం అడిగాడు.

"వాడుకోవచ్చు. పదిమార్కులు తగ్గిస్తా!" చెప్పాడు ప్రహేళికరావు.

సరిగ్గా అరగంట అవ్వగానే... ఆబగా వారి మీద పడి పత్రాలు లాక్కున్నాడు.

"సార్! రిజల్ట్ ఎప్పుడు ప్రకటిస్తారు?... ఇంటర్‌నెట్‌లో పెడతారా?"

"అందరినీ ఫెయిల్ చేయడానికి ఎంతసేపు పడుతుంది?! ప్రహేళికరావు మనసులో అనుకుని, "మా ఇంట్లో అంట్లుతోమి, బట్టలుతికి, ఇల్లూడ్చి, తుడవండి. నేను మీ పేపర్లు దిద్ది విజేతను అనౌన్స్ చేస్తాను" చెప్పాడు ప్రహేళిక రావు.

ముగ్గురూ తమ మనసులలో తిట్టుకుంటూ పనిలోకి దిగారు.

ప్రహేళిక రావు, అతని భార్య సురభి డైనింగ్ టేబుల్ మీద చేగోడీలు, జంతికలు ఓ పళ్ళెంలో పెట్టుకుని తింటూ ... పేపర్లు దిద్దసాగారు.

✦ ✦ ✦

హాస్యచంద్ర, అతని మిత్రుడూ అసిస్టెంటు అయిన రాము, రాము ప్రేయసి లేడి డిటెక్టివ్ రమ్య కూర్చుని ఉన్నారు.

హాస్యచంద్ర, ఇద్దరికీ కొన్ని టెక్నిక్కులు నేర్పిస్తున్నాడు.

ఇద్దరూ సీరియస్‌గా వింటూ, నోట్ చేసుకుంటున్నారు.

అంతలో హాస్యచంద్ర ఇంటి కాలింగ్ బెల్



మోగింది.

రమ్య వెళ్ళి తలుపు తెరిచింది. ఎదురుగా సన్నగా రివటలా ఓ ఆరడుగుల వ్యక్తి.

"డికెక్టివ్ ఇల్లేనా?" అడిగాడు ఆ వ్యక్తి.

"డి ... కె ... ష్ ... టి ... వా?" అంది రమ్య

"అదే, దొంగల్ని పట్టుకుంటారు. పోయిన వస్తువులు తెచ్చిసారు ..."

"ఆ... రండి" అంది రమ్య.

మరు నిమిషంలో అతడు హాస్యచంద్ర ముందున్న సోఫాలో కూర్చునున్నాడు.

రమ్య, రాము పేము కుర్చీల్లో కూర్చున్నారు.

"చెప్పండి. మీ కుక్కేమైనా తప్పిపోయిందా?" అడిగాడు హాస్యచంద్ర నవ్వుతూ.

"లేదు. ఓ వస్తువు పోయింది. నా ప్రాణానికి ప్రాణం అది ..." అన్నాడు రివట.


"ఏమిటది?"

"ఇరవయ్యవ శతాబ్దంలో... అత్యద్భుతమైన ఆవిష్కరణ అది".

" .... "

"నల్లగా నిగనిగలాడుతూ ఉంటుంది"

" .... "



"1947 లో కనుక్కున్నారు దాన్ని".

"1947 !! కొంపదీసి అదేదో సినిమాలో శ్రీకాంత్ శాంతి కనుబడుటలేదు... అని కంప్లైంటు ఇవ్వడానికి వెళ్ళినట్లు... స్వాతంత్ర్యం తప్పిపోయింది అని కేసు తీసుకొచ్చావా? అయినా స్వాతంత్ర్యానికి రంగు ఉండదే!" అన్నాడు రాము.

రివట కాయం రాముకు బదులివ్వకుండా, "అది నాలుగున్నర కిలోలుంటుంది" అన్నాడు.

"ఏమిటి?!! హాస్యచంద్ర చిరునవ్వు చెదిరి పోకుండా అడిగాడు.

"నిమిషానికి ఆరువందల సార్లు హలో చెప్పగలదు".

" .... "

"మా నాన్నగారి కాలం నుండే ఉంది. కానీ, దాని వన్నె తగ్గలేదు సరికదా పెరుగుతూ వస్తోంది".

"అంటే అది మీ నాన్నగారు తీసుకొచ్చారా?"

"లేదు. నేను తీసుకొచ్చాను...నేను చెప్పింది 1947 నుండీ ఆ వస్తువుకు వన్నె తగ్గలేదని. గ్యాస్‌తో పనిచేస్తుందది".

"అబ్బా! ఏమిటండీ అది" అంది రమ్య విసుగ్గా.

రివట, రమ్య వంక చూడనైనా చూడలేదు.

"ఆ వస్తువు పేరులో రెండక్షరాలు, రెండు నెంబర్లు ఉంటాయి. ఎంతో కష్టపడి, ఎందరి కళ్ళోగప్పి ... షిప్పులో తెచ్చాను దాన్ని. ప్ఛ్! ఎవరో ఎత్తుకుపోయారు" అన్నాడు ఏడుస్తూ.

"దాన్ని ఎవరికోసం తెచ్చారు? ఐమీన్ ... గిఫ్ట్ ఇవ్వాలని తెచ్చారా?" మరోలా ప్రశ్నించి అదేమిటో రాబట్టాలని హాస్యచంద్ర అడిగాడు.

"దాన్ని తెచ్చింది మాత్రం కూష్మాండశర్మ కోసం... అయితే గిఫ్ట్ ఇవ్వాలని కాదు. ఆ వస్తువుతో, అతనికి సంబంధించిన పని అయిపోయాక... పాతబస్తీలో అమ్ముకుందామనుకున్నాను".

"ఇందాక ... అది మీ ప్రాణం అన్నారు. మరి అమ్మాలని ఎందుకు?"

హాస్యచంద్ర వాక్యం పూర్తి కాక ముందే, రివట– "శర్మతో పని అయ్యేదాకా అది నా ప్రాణం" అన్నాడు.

"అబ్బబ్బ! అదేమిటో చెప్పనే చెప్పరా?" రమ్య గట్టిగా అంది.


హాస్యచంద్ర, ఆమె వంక మాట్లాడవద్దన్నట్లు సైగ చేశాడు.

ఆమె తలుపింది.

"కూష్మాండశర్మ, మీ మిత్రుడా, శత్రువా?" అడిగాడు హాస్యచంద్ర.

"ఒకరకంగా నా జీవితంలో అతిముఖ్యమైన వ్యక్తి".

"మీ వస్తువు పోయిందన్నారుగా! దాని ధర ఎంత?" (సశేషం)









పెళ్ళింట్లో మజ్జిగ

కథ

కోనె నాగ వెంకట ఆంజనేయులు
9290660220

మే నెల ఎండ దంచేస్తోంది. అదేంటో... ఇంతటి ఎండల్లోనే పెళ్ళి ముహూర్తాలుంటాయి. మా పెద్ద తాతగారి చిన్నల్లుడి తోడల్లుడి కూతురి ఆడపడుచు పెళ్ళికి తప్పనిసరిగా వెళ్ళాల్సిన పరిస్థితి. అమ్మాయి తరపునా, అబ్బాయి వైపుగా ఇరువైపులా మాకు బంధువులవడంతోనూ - ఈ ఎండల్లో నేను రాలేను గానీ మీరెళ్ళి వచ్చేయండని మా ఆవిడ తన అసహాయతని నిష్కర్షగా వెళ్ళగక్కడంతో నేనొక్కడినే ఈ ప్రయాణం పెట్టుకున్నాను.



మిట్టమధ్యాహ్నం రైలు దిగి పెళ్ళి వారిల్లు వెతుక్కుంటూ బయలుదేరేను.

గంట తరువాత సులువుగానే పెళ్ళి వారిల్లు చేరుకున్నాను. ఇంటి ముందే పెద్ద పందిరి వేసుంది. అక్కడే పెళ్ళి జరగబోయేది. ఇల్లంతా హడావిడిగా ఉంది. ఎవరెవరో బయిటకీ, లోపలకీ తిరుగుతూ సందడి సందడి చేస్తున్నారు. చిన్న పిల్లలు కుర్చీలు ఎక్కుతూ... దిగుతూ పందిరంతా పరుగులు పెడుతూ అందరి కాళ్ళకూ అడ్డం పడిపోతూ తిట్లు తింటున్నారు.

ఎండలో అంత దూరం నుండి నడచి రావడంతో నోరు పిడచ గట్టుకుపోయింది. విపరీతమైన దాహంగా ఉంది. అలసటగా ఓ కుర్చీలో కూలబడ్డాను.

"బాబాయ్ ఎంతసేపయింది వచ్చి?... పిన్ని రాలేదా?" అని అడుగుతున్నదెవరా అని చూస్తే మా వదినగారి పెద్దమ్మాయి రుక్మిణి.

"లేదమ్మా! ఈ ఎండలకి భయపడి తను రాలేదు" సంజాయిషీ ఇచ్చుకున్నాను. ముఖం రుమాలుతో తుడుచుకుంటూ.

"అరెరె! మంచి ఎండలో వచ్చావ్ బాబాయ్! ఉండు కాస్త చల్లటి మజ్జిగ తెస్తాను" అంది రుక్మిణి.

"అయిస్‌క్రీం లాంటి చల్లని మాటన్నావ్ తల్లీ! త్వరగా తీసుకురామ్మా!" అన్నా నాలుక తడుపుకుంటూ.

ఇంటి లోపలికి వెళ్ళబోతున్న రుక్మిణిని ఎవరో పెద్దావిడ ఆపింది.



"అదేవిటే! పెళ్ళికూతురి పట్టుచీర పట్టుకొ స్తానని వెళ్ళిన దానివి ఎక్కడికి పోయావె? త్వరగా పట్టుకురా. అవతల టైమైపోతోందని పంతులుగారు గోల పెడుతున్నారు" అందా విడ.

"అరెరె మర్చిపోయానత్తయ్యా! యిదిగో చిటికెలో తెస్తాను" అంటూ రుక్మిణి రూటు మార్చి మెట్లెక్కి మేడ మీదకు వెళ్ళిపోయింది.

రుక్మిణి చీర తీసుకువచ్చి యిచ్చి నాకు మజ్జిగ తెస్తుందని ఎదురుచూస్తూ పావుగంట గడిపాను. రుక్మిణి జాడలేదు.

"మామయ్య! ఎప్పుడొచ్చారు?" అన్న పల కరింపు విని చూస్తే ఆ పలకరింపు మా చెల్లి కూతురు అపర్ణది.

"వచ్చి చాలాసేపయిందమ్మా! దాహంగా ఉంటేనూ... " నా మాటలు పూర్తి కాకము నుపే, "ఉండుబాబాయ్! గ్లాస్తో మజ్జిగ తెస్తా నం"టూ అపర్ణ వంటలు జరుగుతున్న వైపు వెళ్ళబోయింది.

"యిదిగో ఓ అమ్మాయ్! నీపేరు అన్నపూర్ణో, అపర్ణో ... ఏదో ఒకటిలే. యిలా రా తల్లీ. ఈ సీసా మూత రావడం లేదు. కాస్త తీసి వెడుదువు గాని అంటూ ఎవరో ముసలావిడ పిలిస్తే అటువైపు వెళ్ళిపోయింది అపర్ణ.

నిట్టూర్చాను.

నాకు దాహం ఎక్కువ కావడం మొదలె ట్టింది.

మరో పది నిమిషాలు గడచినా చల్లని మజ్జిగ గ్లాసులో రుక్మిణిగాని, అపర్ణగాని నా దగ్గరకు రాలేదు.

అటుగా వెళుతున్న ఓ పద్నాలుగేళ్ళ అమ్మా యిని పిలిచేను.

"ఏంటంకుల్?... నేనెవరనేగా మీ అను మానం! ఇప్పుడు పెళ్ళికూతురుంది కదా!... వాళ్ళమ్మ ...." అంటూ ఏదో చెప్పబోయిందా పిల్ల.

"నువ్వెవరో తరువాత చెబుదువు గాని కాస్త లోపలికి వెళ్ళి కొంచెం మజ్జిగ దాహం తీసు కురా తల్లీ. నీకు పుణ్యం ఉంటుంది" అని వేడుకున్నానా పిల్లని.


"యిదిగో అంకుల్. యిప్పుడే తెస్తాను" అంటూ వెళ్ళిన ఆ పిల్ల జాడ కూడా మరో పదినిమిషాలైనా తెలియలేదు.

కుర్చీలో అసహనంగా కదిలేను. అందులో నల్లులున్నట్లుగా.

ఇంక లాభం లేదు. నేనే ఆ వంటవాడి దగ్గరకు వెళ్ళి కాస్త మజ్జిగ అడగడం మంచిదని భావించిన వాడినై వంటలు జరుగుతున్న పెరటి వైపు నడిచేను.

దార్లోనే ఎదురయింది నాకు మరదలు వరసయ్యే విజయ– "బావగారూ... బాగున్నా రా?" అంటూ ఎప్పట్లాగానే.

మరో సందర్భంలో అయితే "ఓసి నా మర దలా! బాగున్నానే" అనే వాడిని కాని ఇప్పు





డంత సరసమాడే పరిస్థితి కాదు కదా నాది.

అందుకే...

"బాగానే ఉన్నాను గానీ చాలా దాహంగా ఉంది. కొంచెం మజ్జిగ గానీ, కనీసం మంచి నీళ్ళయినా తెచ్చి పెడతావా?" అని అడిగేను.

"అరెరె! ఎంత మాట బావగారూ! ఉండండి నిమిషంలో చల్లటి మజ్జిగ తెచ్చిస్తాను" అని వెళ్ళింది విజయ.

పదినిమిషాలు గడిచాయి.

క్షీరసాగర మథనంలో లభించిన అమృత భాండం పట్టుకున్న మోహినిలా మజ్జిగ గ్లాసుతో ఎదురవబోయే మా మరదలు కోసం మరో పదినిమిషాలు నిరీక్షించాను.


అబ్బే! నా ఆశ ఫలించలేదు.

నా దాహం తీరే దారి కనబడలేదు.

ఇక లాభం లేదని నిశ్చయించుకున్న వాడినై పెళ్ళి వారింట్లోంచి బయటపడి ఆ ఎర్రిటి ఎండలోనే అరకిలోమీటరు దూరంలో నున్న కిళ్ళీకొట్టును చూడగానే ప్రాణం లేచొచ్చి అటు వైపు నడిచేను.

"ఓ మజ్జిగ పేకెట్ ఇవ్వుబాబూ" అని డబ్బులిచ్చి – ఫ్రిజ్ లోంచి తీసిచ్చిన మజ్జిగ పేకెట్ అందుకున్నాను. నోటితో ఓ మూల కొరికి కవర్ చించి చల్లటి మజ్జిగ నోటితో పీల్చుకుని తాగుతుంటే ఊటీలో ఉన్నంత హాయిగా అనిపించింది.

ఇంకా తాగాలనిపించడంతో మరో మజ్జిగ పేకెట్ కొనుక్కొని తాగి... పెళ్ళి వారింటి వైపు నడిచేను తాపీగా.



హమ్మయ్య! ప్రాణం లేచొచ్చింది రెండు మజ్జిగ పేకెట్లు త్రాగేసరికి.

ఇప్పుడు ఎండవేడీ కూడా అంత బాధించడం లేదు.

పెళ్ళివారింట్లో అడుగు పెట్టి ఓ కుర్చీలో కూలబడ్డాను.

అప్పుడు వినిపించాయా మాటలు. ఆ వెంటనే నాలుగు ముఖాలూ కనిపించాయి.

"ఎక్కడికి వెళ్ళిపోయావ్ బాబాయ్" రుక్మిణి.

"ఎక్కడికి వెళ్ళిపోయావ్ మావయ్యా!" అపర్ణ

"ఎక్కడికెళ్ళారు బావగారు!" విజయ.


చేతిలో గ్లాసులతో మజ్జిగ పట్టుకు వచ్చిన ఆ నలుగురి వైపు ముఖంలో ఏ భావము కనబడకుండా చూడాలని విఫల ప్రయత్నం చేసి – ఓడిపోయి చిరునవ్వుతో చూశాను.

పెళ్ళికి వచ్చిన ప్రతీ వాళ్ళకీ అన్నీ అమర్చటం, ఏర్పాటు చేయడం పెళ్ళి వాళ్ళకి చాలా కష్టమే కాక అసాధ్యం కూడాను.


అందుకే ఆనాటి నుంచి ఏ పెళ్ళికి, ఏ కార్యానికి వెళ్ళినా నా పనులన్నీ నేనే చేసుకునేలా నా ఏర్పాట్లనీ నేనే చేసుకునేలా నిర్ణయించుకుని ఈనాటి వరకూ ఆచరిస్తున్నాను.




అమ్మాయ్... మూడు ముళ్లూ పడేవరకూ
బుద్ధిగా వుండమన్నాన్గా-
ఇక చాలా!!
రాగతి పండరి


అబ్బాయికి సెలవు లేదట- తెల్లారితే
అమెరికా ప్రయాణం.... పిల్ల
నచ్చితే ఇప్పుడే తాళి కట్టించేస్తాం
అంటున్నారే!!
రాగతి పండరి

పెళ్ళి సందడి


మన పెళ్లా... ఏ నిర్ణయమైనా బాగా
ఆలోచించాకే తీసుకుంటానని
చెప్పా కదా సుజా....
రాగతి పండరి


నాకూ కమల్ కీ రేపు పెళ్లి.... మీరు రావాలి-
ఇంకా మా మమ్మీ డాడీలని కూడా పిలవాలి
వస్తానే బై......
రాగతి పండరి



మేరేజ్ టుడే

గంగాధర్ వడ్లమన్నాటి
9908445969

"ఏంటమ్మా నువ్వు!... ఇప్పుడా రావడం?! ఇది నీ మనవరాలి పెళ్ళి. మరీ ఇలా రేపు పెళ్ళనగా ఇవాళ అంటే ఒక్కరోజు ముందే వస్తావా? అవునూ దారిలో పెళ్ళి మంటపం మా మరిది చూపించాడా? చూశావా? బావుందా??" అడిగింది లలిత ఉత్సాహంగా.

"బానే వుంది. కానీ నువ్విలా మరీ మూడు రోజులు ముందు చెప్తావనుకోలేదు. అందుకే మీ నాన్నగారికి కోపం వచ్చి, రేప్పొద్దున పెళ్ళికే వస్తానన్నారు. అయినా ఇంత మరీ హడావుడిగా చేస్తున్నారు. అమ్మాయిది ప్రేమ పెళ్ళా! వెంటనే పెళ్ళి చేయకపోతే ఇల్లు విడిచి వెళ్ళిపోతామన్నారా అడిగింది లక్ష్మమ్మ ఆశ్చర్యంగా.

"అదేం లేదమ్మా. పెద్దలు కుదిర్చిన పెళ్ళే. కాకపోతే మేరేజ్ లింక్స్ వారి ద్వారా చూసాం. అబ్బాయికి యు.ఎస్ వెళ్ళే అవకాశం వచ్చేట్టు ఉంది. అది కూడా మూడు ఏళ్ళు కాంట్రాక్ట్ మీద. అందుకని పెళ్ళి చేస్తే తర్వాత ఇబ్బంది ఉండదు అని తొందర పెట్టారు. అమ్మాయి కూడా సాఫ్ట్‌వేర్ కదా. అబ్బాయితో వెళితే అయిదు ఏళ్ళలో గ్రీన్ కార్డు వస్తుంది. అక్కడే హాయిగా ఉంటుంది. లేదంటే అబ్బాయి ప్రతి ఏడు నెలలకీ వచ్చి అమ్మాయితో గడిపి వెళ్తుంటాడట. ఏదైనా అమ్మాయి ఇష్టమే అన్నారు. మా కుటుంబాల మధ్య కొంచెం మాటలు జరిగి, పరిచయం పెరిగే లోపే అబ్బాయికి యు.ఎస్ వెళ్ళడానికి అపాయింట్‌మెంట్ వచ్చింది. దాంతో ఇలా సడెన్‌గా..." చెప్పిందామె నీళ్ళు నములుతూ.

"అలాగా! పోనీలే. ఇంతకీ ముహూర్త బలం మంచిదేనా. అన్ని సక్రమంగా కుదిరాయా?" అడిగిందామె ఆతృతగా.

"లేదమ్మా! పెట్టుడు ముహూర్తం. మాకు అనుకూలంగా ఉండే టైమునే పంతులుతో పెట్టించేయాల్సి వచ్చింది."

"అలాగా!" అని కళ్ళు పెద్దగా చేసి, "మరి జాతకాలు అయినా పూర్తిగా కలిశాయా? లేక ఏమైనా శాంతులూ, ప్రత్యామ్నాయాలూ వచ్చాయా" అడిగింది లక్ష్మమ్మ ఆశ్చర్యంగా.

"జాతకాలు అస్సలు కలవలేదమ్మా. కాని ఆ శాంతులూ, వగైరా మనమెక్కడ పడతాం. అందుకే ఆ మేరేజ్‌లింక్స్ వారు చెప్పినట్టుగా... అమ్మాయి వయస్సు రెండేళ్ళు ముందుకి జరిపే సరికి ఇద్దరిజాతకాలు అద్భుతంగా కలిసాయి" చెప్పిందామె.



"ఏడిసినట్టుంది. అంటే, మీ పెళ్ళికి ముందే మీ అమ్మాయికి ఒక సంవత్సరం వయసనే అర్థం రావట్లా! చోద్యం.... పోన్లే జాతకాలు గొడవ పోతేపోనీ. కనీసం ఇది తాళి కట్టే పెళ్ళేనా? లేక ఉంగరాలు మార్చుకోవడం, సంతకాలు చేయడం లాంటి పెళ్ళా?" అడిగిందామె నీరసపడిపోతూ.

"అదేంటమ్మా! అలా అంటావ్. ఇది పూర్తిగా రెండు గంటలకి పైగా జరిగే అచ్చమైన తెలుగు పెళ్ళి" చెప్పింది లలిత గొప్పగా.

"ఏమిటేమిటి! కేవలం రెండు గంటల పెళ్ళా?! గౌరీ పూజనుండి కన్యాదానం వరకూ చూసుకుంటే ఆ సమయం సగం కూడా కాదు కదే తల్లీ! అయినా పెళ్ళి మంత్రాలూ గట్రా కూడా ఫాస్ట్ ఫార్వర్డ్‌లో చదువుతారా పంతులు గారు. లేక ఏకంగా సూత్రమే కట్టించేస్తారా?" అడిగిందామె స్వరంలో అసహనాన్ని స్పష్టంగా ధ్వనింపజేస్తూ.

"లేదమ్మా! ముఖ్యమైన ఘట్టాలు, అంటే కన్యాదానం, జీలకర్ర బెల్లం, తలంబ్రాలు, సూత్రధారణ లాంటివి. చకచకా జరిపితే సరి. అంతే పెళ్ళి అయిపోతుంది. మొత్తం తతంగం జరిగిందా లేదా అని ఎవరడుగుతారు చెప్పు." చెప్పిందామె లోగుంతుతో.


"అయినా మరీ అంత త్వరగా పెళ్ళి తంతు జరపాల్సిన అవసరమేంటే తల్లీ." అడిగింది లక్ష్మమ్మ అమాయకంగా.



"ఏమని చెప్పమంటావ్? వాళ్ళ బాస్ పెళ్ళి తర్వాత హనీమూన్‌కి గాను ఫస్టుక్లాస్‌లో ఫ్లైట్ టికెట్స్ బుక్ చేశారట. వాళ్ళ బాస్ అమెరికన్ అట. పెళ్ళంటే రెండు మూడు గంటలు ఉంటుందనుకున్నట్టున్నాడు. అందుకే పెళ్ళి ముహూర్తానికి కొద్ది గంటల తర్వాతే ఫ్లైట్ టికెట్స్‌తో పాటు స్విట్జర్లాండ్‌లో ఫైవ్ స్టార్ హోటల్లో బుక్ చేసిన సూట్ రూమ్... అక్కడ తిరగడానికి బుక్ చేసిన ట్రావెల్స్ కార్స్... బస్ ఫెసిలిటీస్ అన్నింటిని ఒకేసారి క్యాన్సిల్ చేయాలట. ఒకవేళ కేన్సిల్ చేస్తే మళ్ళీ ఇవన్నీ రీబుక్ చేయడానికి చాలా రోజులు పడుతుందట. అందుకే అబ్బాయి బలవంతంపై పెళ్ళిని ఇలా ప్లాన్ చేశాం." చెప్పింది లలిత భారంగా.

"బావుందే తల్లీ! కాకపోతే నా తల తిరుగుతోందే. ఇంతకీ పెళ్ళి భోజనాలైనా ఉన్నాయా?... లేక ఇంటికే పార్శిల్స్ పంపిస్తున్నారా" అడిగింది లక్ష్మమ్మ నీరసంగా తలని ఓ ప్రక్కగా వాల్చేస్తూ.

"ఊరుకోమ్మా! నువ్వూ నీ వెటకారమూ. భోజనాలు ఉన్నాయి. కాకపోతే మా వెడ్డింగ్ ప్లానర్ దీపక్ మెహ్‌తా గారు భోజనాలు కాకుండా, బర్గర్స్, పీజ్జాతో పాటు పావ్ బజ్జి, చైనీస్ నూడిల్స్‌తో పాటు అన్నం కావాలనుకునే వారికి ఫ్రైడ్‌రైస్ లాంటివి ఉంటే బావుంటుందన్నారమ్మా. అందుకే మెనూ అలా డిజైన్ చేశారట." చెప్పింది లలిత ఉత్సాహంగా.





"గాడిద అందం కాదూ. అసలు పప్పు, గుత్తి వంకాయ కూర లేకుండా పెళ్ళి భోజనం అవుతుందా? అయినా వాడి నామధేయం వింటుంటే ఉత్తర భారద్దేశ దరిద్రుడిలా అన్పిస్తున్నాడు! వాడు వెడ్డింగ్ ప్లానరా?"

"అవునమ్మా. అన్నీ తనే ప్లాన్ చేశాడు."

"అలాగా! అనుకున్నాను. మన బంగళాకి మావిడి తోరణాలకి బదులు ప్లాస్టిక్ రంగు బంతులూ, శుభ సూచనకి చిహ్నాలైన అరటి చెట్లకి బదులు అడ్డమైన పొడవాటి లైటు స్తంభాలూ. ఇక రంగు కాగితాలూ, మెరుపు బంతులు, అవి ఇవి పోగేసి అలంకరించినట్టుగా ఆ పెళ్ళి మంటపం. ఇప్పుడు రిసెప్షన్‌కి, రేపు పెళ్ళికీ ఆహ్వానించడానికి గాను, తెల్ల తోలుతో, నల్ల జుత్తు విరబోసుకొని, జబ్బలు కలబడే జాకెట్లు, ఎర్రపెదాల్తో వచ్చిన వారిని ఆహ్వానించడానికి ఓ నలుగురు అమ్మాయిలూ, పైగా వారు పన్నీరు జల్లేప్పుడు హాట్ వెల్‌కమ్ అని కూత వేరే."

"అమ్మా అది హాట్ వెల్‌కమ్ కాదు. హార్టీ వెల్‌కం అంటే...."

"ఆc...ఆ!! అర్థమైందిలే. ఇక ప్రేమగా నా మనవరాలిని హత్తుకుని ముద్దాడదామంటే ఆ మేకప్ చేసే అమ్మాయి, అదే ఒంటికి చొక్కా, ఫ్యాంటుని జిగురుతో అంటించుకున్నంత బిగుతుగా వేసుకుని, జుత్తుని నవ్వారు పీలికల్లా మొహంపై వేసుకున్న ఆ అమ్మడు కనీసం నా మనవరాలిని ముట్టుకోనివ్వకుండా... బ్రెడ్ మేకప్ పోతుంది, వద్దూ అంది. మనస్సు



చివుక్కుమందంటే నమ్ము."

"అమ్మా! అది బ్రెడ్ మేకప్ కాదు. బ్రైడ్ మేకప్."

"అదే! అదే!! అదేనే తల్లీ!!!"

"సర్లేమ్మా. నాకు నీ బాధ అర్థమైంది. కానీ ఆయన ముందు అనకు. అసలే మీ అల్లుడు గారికి కోపం ముక్కు మీదే కాక, చెవులు, చెంపలు, గడ్డం అలా నిలువెల్లా ఉంటుంది." అని ఆమె అంటూండగానే హడావుడిగా వచ్చిన శేఖరం కాస్త ఆందోళనగా కనబడే సరికి– "ఏమైందండీ!" అడిగింది లలిత.


"ఏం లేదు. చిన్న పొరపాటు జరిగింది."

"ఏం జరిగిందండీ?"

"ఏం లేదు! మనకి ఇ మెయిల్ చేసిన జాతకం పెళ్ళికొడుకుది కాదట. వాళ్ళ తమ్ముడి దట. అజయ్ జాతకానికి బదులు విజయ్ జాతకాన్ని పంపారట ఆ మేరేజ్ లింక్స్ వాళ్ళు. దానికి వారు సారీ చెప్పి ఓ తరుణోపాయం చెప్పారు. జాతకంలో మనమ్మాయి వయస్సు రెండేళ్ళు వెనక్కి తగ్గిస్తే జాతకం అద్భుతంగా కలుస్తుందన్నారు. అంటే ఇది వరలో మనం పెంచిన ఆ రెండేళ్ళు అబద్దపు వయస్సుని తీసేస్తే చాలు. అంటే ఇప్పుడు మనమ్మాయి, ఆ అబ్బాయి జాతకాలూ నిజంగా అద్భుతంగా కలిశాయట" చెప్పాడు శేఖరం సంతోషంగా.

ఆ సంభాషణంతా విన్న లక్ష్మమ్మగారు దీనంగా ఒకప్పుడు పెళ్ళి అంటే అటూ, ఇటూ ఏడు కాకపోయినా రెండు తరాలైనా చూసే వారు. పెళ్ళి ఇల్లు అంటే బంధువులూ, వారి పిల్లలతో కళ కళ లాడేది. కొద్ది రోజుల ముందు నుండే ఎంతో సందడి మొదలయ్యేది. రాట వేసినప్పటి నుండే బంధువులు రాక ప్రారంభమయ్యేది. కానీ ఇప్పుడు అంతా మేరేజ్ లింక్స్ మాయామయం. వారి కమీషన్ కక్కుర్తికి అంతులేదు. ఆ కక్కుర్తితో వారేం చెప్పినా నమ్మాలి. లేదా నమ్మేలా చెప్తారు. అంతా ఇంటర్నెట్ మయం. అన్నీ మమ అన్నట్టుగా జరిపేస్తున్నారు.

వేగం, విడ్డూరం, వింతగా మారిపోయింది నేటి పెళ్ళి తంతు. ఇంకా నయం. నేను ఈ కాలంలో పుట్టలేదు అనుకుంది భారంగా నిట్టూరుస్తూ.





పబ్లిక్ టాక్!

పైరసి... ఉద్యమాల మధ్య అత్తారింటికి దారేది

పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్ కలయికలో సినిమా అనగానే భారీ ఎక్స్‌పెక్టేషన్ వుంటుంది. ఆ ఎక్స్‌పెక్టేషన్‌కి రీచ్ అవడంతో సినిమా రిజల్టు మొదటి షోనే పాజిటివ్ టాక్‌తో ప్రారంభమైంది. ఫ్యామిలీ సెంటిమెంట్ మూవీ కావడంతో ఈ చిత్రానికి మంచి లైఫ్ వుందని కచ్చితంగా చెప్పవచ్చు.

సాధారణ కథకు సరైన 'స్క్రీన్‌ప్లే, సరైన పాత్రలు, పాత్రధారులు తోడైతే చిత్రం విజయం సాధిస్తుందని తెలియజేసిన చిత్రం- అత్తారింటికి దారేది".

పవన్ కళ్యాణ్ అభిమానులకు ఈ చిత్రం సంతోషపరచినా, త్రివిక్రమ్ అభిమానులకు ఈ చిత్రం కొంత నిరాశ పరిచిందనే చెప్పాలి. త్రివిక్రమ్ స్టైల్ పంచ్ డైలాగ్స్ చాలా తక్కువగా ఉండడమే కారణం. పవన్ కళ్యాణ్ వంటి సూపర్ ఇమేజ్ కలిగిన హీరోకి మంచి ఫ్యామిలి చిత్రం పడితే రిజల్టు ఎలా వుంటుంది అని ఇండస్ట్రీ పెద్దలకు అర్థమైన చిత్రం ఇది.

కథ విషయానికి వస్తే బొమ్మన్ ఇరానీ ఇటలీలో అతిపెద్ద బిజినెస్ మెన్. అతనికి ఒక కొడుకు (ముఖేష్ ఋషి), కూతురు (నదియ). కూతురు ఒక సామాన్య లాయర్ (రావు రమేష్)ను పెళ్ళి చేసుకొని రావడంతో తండ్రి, తన కూతుర్ని ఇంటి నుండి గెంటివేస్తాడు. ఆమె ఇండియా వచ్చి తిరిగి ఎప్పటికి తండ్రి వద్దకు రాదు. ఆమెను పుట్టింటికి తేవడానికి ముఖేష్‌ఋషి కొడుకు పవన్ కళ్యాణ్ అత్తారింటికి బయలుదేరుతాడు. ఇండియా వచ్చిన హీరో నదియా ఇంట్లో డ్రైవర్‌గా జాయినౌతాడు. నదియాకున్న ఫైనాన్స్ ప్రొబ్లమ్స్ క్లీయర్ చేస్తాడు. ఆమె పెద్ద అమ్మాయి (ప్రణిత), లవ్ ప్రొబ్లమ్స్‌ను సాల్వ్ చేస్తాడు. నదియ చిన్న కూతురు (సమంత)ను, ఫ్యాక్షనిస్ట్ కోట శ్రీనివాసరావు చిన్న కొడుక్కి ఇచ్చి పెళ్ళి చెయ్యడానికి అంగీకరిస్తుంది. పవన్ కళ్యాణ్ తన మేనల్లుడు అని తెలిసి నదియా, తన తండ్రి కోపంతో అవమాంచిన అవమానాలు మరచిపోగలను. కానీ తన భర్త రక్తం కళ్ళజూసిన ఆ ఇంటిలోకి అడుగు పెట్టనని తన కోపానికి కారణం చెబుతుంది. అత్తయ్య చిన్న కూతురు సమంత తనను ఇష్టపడుతుందని తెలిసిన హీరో ఆమెను లేవదీసుకుపోతుంటే నదియా, రావు రమేష్‌లు అడ్డగిస్తారు. 20 సంవత్సరాల క్రితం తన తాత చేసిన తప్పే ఇప్పుడు మీరూ చేస్తున్నారు కదా అని అత్తయ్యను ఒప్పించి, తన ఇంటికి తెస్తాడు హీరో.


ఒక సాధారణ కథను పూర్తి వినోదంగా చూపించి ప్రేక్షకులను త్రివిక్రమ్ ఎంతగానో అలరించాడో ఫ్లాష్‌బ్యాక్‌ను మూడు ముక్కలుగా చేసి చూపించి సెంటిమెంటును అంత సూపర్‌గా చూపించాడు. పవన్ కళ్యాణ్‌చేత చెప్పించిన డైలాగ్స్ అభిమానులను అలరించినా చాలాచోట్ల అసందర్భంగా ఉన్నాయి. ఫస్ట్‌ఫైట్‌లో హీరోకి ఒక్క బుల్లెట్ కూడా తగలకపోవడం, మరో ఫైట్‌లో కళ్ళద్దాలు గాలిలో విసిరి, అది రౌడీలు అందుకోకుండా హీరో బాదడం వంటివి చూస్తే త్రివిక్రమ్ మాస్ డైరక్టర్‌గా మారడానికి ప్రయత్నిస్తున్నట్టుంది.

పవన్ కళ్యాణ్ సినిమాల్లో రొటీన్‌గా వచ్చే "పాటల్లో ఫైట్" చూసి విసుగేసింది. ఇక కామెడీ సీన్లయితే త్రివిక్రమ్ మార్క్‌కాకుండా శ్రీను వైట్ల మార్క్ కనిపించింది. దేవ,దేవ వంటి శాస్త్రీయ సంగీతం పెట్టి తన టేస్టుని త్రివిక్రమ్ నిరూపించుకున్నాడు.

పవన్ కళ్యాణ్‌కు నవ్వించడమే కాదు, ఏడిపించడం కూడా తెలుసు అని నిరూపించాడు. సెంటిమెంటు సీన్లలో పవన్ కళ్యాణ్ నటన నేచురల్‌గా ఉంది. కాని తన చిత్రంలో ఒక్కో బాడీ లాంగ్వేజ్ చూపించడం తగ్గిస్తే బాగుంటుంది. సమంతా అందంగా కనిపించింది అంతే. మిగిలిన వారిలో నదియా, ఇరానిలకు మంచి మార్కులే పడ్డాయి. పాత్రకు తగ్గ పాత్రధారులు ముఖేష్ ఋషి, రావు రమేష్ వంటి నటులుండి బాలాజి, హేమ, సన వంటి నటులకు నటించడానికి అవకాశం లేక పోయినా చిత్రం నిండుగా కనిపించింది. పిక్చరైజేషన్ త్రివిక్రమ్ స్టైల్‌లో ఉండడం, పవన్ కళ్యాణ్, నదియాల మధ్య సెంటిమెంట్ చక్కగా ఉండడంతో చిత్రానికి మంచి లైఫ్ ఇచ్చింది. సూపర్ ఇమేజ్ కలిగి వున్న హీరో ఒక ఫ్యామిలీ ఓరియంట్ చిత్రం తీస్తే, సీజన్‌తో, పైరసీతో, ఉద్యమాలతో సంబంధం లేకుండా చిత్రం సక్సెస్ అవుతుందని నిరూపించిన చిత్రం- అత్తారింటికి దారేది.

చంద్రశేఖర్ త్యాడి


మీ ప్రేమ పవరెంత?




మీకు వైకుంఠపాళీ ఆడటం వచ్చు కదా? అయితే ఇంకేం ఆట మొదలెట్టేయండి!

2 పడితే అబ్బాయి; 3 పడితే అమ్మాయి పరుగులు మొదలెట్టి ముందుకు దూసుకు పోవడమే... ఆల్ ద బెస్ట్!









మీకు వైకుంఠపాళీ ఆడటం వచ్చు కదా? అయితే ఇంకేం ఆట మొదలెట్టేయండి!

2 పడితే అబ్బాయి; 3 పడితే అమ్మాయి పరుగులు మొదలెట్టి ముందుకు దూసుకు పోవడమే... ఆల్ ద బెస్ట్!







పెళ్ళిఫోటో

శ్రీజయలక్ష్మీరాజు

సీరియల్

"అమ్మో! అమ్మో! చెల్లి టెన్త్‌క్లాసు ఫెయిలయింది" అంటూ నెంబరు చూపించాడు.

"అయ్యో! అలాగా! చూడు నాన్నా! అదసలే చాలా సెన్సిటివ్! దాన్ని ఏడిపించకు" అంది శకుంతలమ్మ.

"నేనెందుకు ఏడిపిస్తాను గానీ! ముందు ఆ మహాతల్లి ఎక్కడుందో చూసి కాస్త కనిపెట్టుకుని వుండు" అంటూ వెళ్ళిపోయాడు సాకేత్.

దిగాలు మొహంతో లోపలికొస్తున్న లయ భుజాలు చుట్టూ చేతులు వేసి "ఏంట్రా ఫెయిలయ్యావా? పోతే పోనీలే ఇన్‌స్టంట్ ఎగ్జామ్స్ వుంటాయిగా రాసెయ్యి. ఇట్టే పాసయిపోతావు" అంది శకుంతలమ్మ.

కానీ లయ మాత్రం ఆ రాత్రి భోజనం చెయ్యలేదు. దిగాలుగా పడుకుంది. సుబ్బారావు, శ్రీవల్లి కూడా ఎంత నచ్చచెప్పినా భోంచెయ్యలేదు. పాపం! చిన్నపిల్ల. మనసు బాగా నెప్పి పడింది అనుకుంది శ్రీవల్లి. శకుంతలమ్మ సంసారం గురించి, దుశ్యంతరావు గురించి ఆలోచిస్తూ పడుకుని నిద్రపోయింది శ్రీవల్లి.

దాదాపు రెండుగంటల ప్రాంతంలో మెలకువ వచ్చింది శ్రీవల్లికి. బయట సన్నటి గొంతుతో మాటలు వినిపిస్తున్నాయి.

వరండా మెట్లమీద లయ మోకాళ్ళ మధ్య తలపెట్టుకుని కూర్చుంది. శకుంతలమ్మ లయ భుజాల చుట్టూ చేతులు వేసి పొదివి పట్టుకుని ఏదో మాట్లాడుతోంది. వల్లి దుశ్యంతరావు గదిలోకి తొంగిచూసింది, తల్లీకూతుళ్ళు ఏదో బాధలో వుంటే ఈ మహానుభావుడేం చేస్తున్నాడా అని. ఆయన తన గదిలో పద్మాసనం వేసుకుని కూర్చుని కుడితొడమీద రాగిరేకులమర్చుకుని దబ్బనంతో జయదేవుడు అష్టపదులు రాస్తున్న ఫోజులో ఏకాగ్రతగా అలా రాసుకుంటూ పోతున్నాడు.

'అదృష్టవంతుడు' అని మనసులో అనుకుని నిట్టూర్చి శ్రీవల్లి శబ్దం చెయ్యకుండా చీకట్లో తల్లీకూతుళ్ళకు నాలుగయిదడుగుల దూరంలో వున్న స్తంభం దగ్గర నిలబడింది.

శకుంతలమ్మ అనునయంగా కూతుర్ని బుజ్జగిస్తోంది.

"చూడు నాన్నా! చదువు ముఖ్యమే. అలాగని ఫెయిలయినంత మాత్రాన ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మంచిదికాదు. ఇలా ఫెయిలవటం భవిష్యత్తులో విజయానికి సోపానం. ఇంత చిన్న విషయానికి జీవితాన్నించి పారిపోతారా? చావు నీ సమస్యకు పరిష్కారమా? చెప్పు!" అంటోంది శకుంతలమ్మ.

శ్రీవల్లి గుండెలమీద చేతులు వేసుకుంది.

'అమ్మో! ఈ పిల్ల ఆత్మహత్య చేసుకోబోయిందా?'

"నా ఫ్రెండ్స్‌ందరూ పాసయ్యారు. నాకు చాలా అవమానంగా వుంది..." వెక్కుతోంది లయ.

"ఇందులో అవమానపడటానికి ఏముంది. పరీక్ష రాసినవాళ్ళంతా పాసవుతుంటారా? ఫెయిలయిన వాళ్ళంతా చచ్చిపోతారా? సరే! నీవు ఇప్పుడు ఫెయిలయ్యావని చచ్చిపోతావు. కానీ నీవు ఫెయిలయితేనే చచ్చిపోయావనుకుంటారా ఈ జనం?"

"మరి?"



జరిగిన కథ: పావని తండ్రి సుబ్బారావు ఒక నవల రాసి కూతురికి ఇస్తాడు. ఆ నవల కథాంశం తన ప్రేమకథేనని చెప్తాడు. అది పావని చదవడం మొదలెడుతుంది. సుబ్బారావు పెళ్ళిచూపులో ఓ ఫొటో చూసిన శ్రీవల్లి ఎవరికీ తెలియని ఆ ఫొటోలోని వ్యక్తుల గురించి తెలుసుకోవడానికి సుబ్బారావు బంధువులందరినీ కలవాలనుకుంటుంది. ఆ భాగంలో సుబ్బారావు పెద్దక్కయ్య వాళ్ళింటికి వెళతారు.

-ఇక చదవండి



"మనముంటున్నది పల్లెటూళ్ళో నాన్నా!... చదువురానివాళ్ళు ఎక్కువ. ఈ అమ్మాయి ఇంకేదో తప్పుపని చేసుంటుంది, అందుకే చచ్చింది అంటారు. మొన్నామధ్య కరణంగారి అబ్బాయి ఫెయిలయ్యి, ఇంట్లోంచి ఓ వారం రోజులు కనబడకుండా వెళ్ళినందుకు, ఊర్లో వాళ్ళంతా ఎవరో అమ్మాయిని ప్రేమించాడు. లేపుకుపోయాడు అని పుకారు పుట్టించారు. గుర్తుందా? మగపిల్లవాడిని వదల్లేదు ఈ జనం. ఆడపిల్లవు, నువ్విలా అఘాయిత్యం చేస్తే ఊరంతా ఉన్నవీ లేనివీ కల్పించుకుని కోడై కూయదూ! అప్పుడు తల్లిదండ్రులమయిన మా పరిస్థితి ఏమిటి? మీ నాన్న అమాయకులు ఆయన నీవు లేకుండా తట్టుకోగలరా?...అసలు నేను బ్రతగ్గలనా? నీ జీవితం ఈ కుటుంబంతో ముడిపడి వుందని ఎందుకు తెలుసుకోవు. ఈ సంవత్సరం కాకపోతే రేపు సంవత్సరం పాసవుతావు. జీవితాన్ని చాలించుకోవాలన్న ఆలోచన మాత్రం రానీయకు నాన్నా!" అంటూ దుఃఖపడింది శకుంతలమ్మ.

"అమ్మా! ఏడవకే! ఇంకెప్పుడూ ఇలాంటి పని చెయ్యను" అంటూ తల్లిని వాటేసుకుని ఏడ్చింది లయ.

"రా! ఇంట్లోకెళ్ళి పడుకుందాం!" అంటూ వారు లేవబోతుండగా శ్రీవల్లి నిశ్శబ్దంగా తన గదికి చేరింది.

ఆ రాత్రి శ్రీవల్లికి నిద్రరాలేదు.

శకుంతలమ్మ గురించి ఆలోచిస్తోంది.

కార్యేషుదాసి... గుర్తుకు వచ్చింది. కూతురి దగ్గర స్నేహితురాలి పాత్రతో సహా అన్ని పాత్రలు పోషిస్తూ ఈ కుటుంబాన్ని తీర్చి దిద్దుతున్న శకుంతలమ్మ చాలా గొప్పది' పదే పదే మనసులో అనుకోసాగింది.

ఉదయం లేవగానే సాకేత్ తల్లితో గొడవ పడినట్టు మాట్లాడుతుండటం వినిపించింది శ్రీవల్లికి.

"మనం టౌను చేరాలి అంతే కదా! చేరదాం



కూడా. సంసారం ఓ కొలిక్కి తీసుకొచ్చి... ఈలోగా చెల్లి ఇంకా చదువుతానంటే చది విద్దాం. లేదంటే పెళ్ళి చేద్దాం. నాకూ ఈ పనులన్నీ చూసుకోవాలంటే ఓపిక వుండటం లేదు. ఇంకో మూడేళ్ళు ఓపికపట్టు నాన్నా! మాకు మాత్రం ఎవరున్నారు. నీ సంతోషం కంటే కావల్సిందేముంది. ఇపుడు నీదింకా చిన్నవయసు. బాగుపడినా చెడిపోయినా ఈ వయసులోనే. డిగ్రీ పూర్తయ్యేసరికి నీకూ మంచి చెడ్డా తెలుస్తాయి నాన్నా! నా మాట విను" అంది శకుంతలమ్మ.



సాకేత్ తల్లి మాటలకు మెత్తబడ్డాడు.

"డిగ్రీ పూర్తయ్యాక కచ్చితంగా టౌను చేర దాం... మళ్ళీ మాట తప్పకూడదు" అన్నాడు.

"కచ్చితంగా మాట తప్పను..." అంది శకుంతలమ్మ.

"అయితే ఇంకో షరతు. నాకు మోపెడ్ కొనివ్వు. రోజూ ఆ ఎర్రబస్సులో దుమ్ము కొట్టు కుని కాలేజీకి వెళ్ళలేకపోతున్నాను" అన్నాడు సాకేత్.

"లేదు నాన్నా! డబ్బుకు ఈ సంవత్సరం ఇబ్బందిగా వుంది. వర్షాలు సకాలంలో లేవు. పొలంమీద పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రావటం లేదు. నాన్నగారి ఖర్చు చూస్తున్నావు కదా! ఈ మూడేళ్ళలో అన్నీ చక్కబడతాయి. తప్పకుండా 'మోపెడ్' కొందువుగాని" ప్రేమగా కొడుకుని దగ్గరకు తీసుకుని బుజ్జగిస్తూ అంది శకుంతలమ్మ.

సాకేత్ ఇంకేం మాట్లాడకుండా బయటకెళ్ళి పోయాడు.

తమ మాటే వినాలి... తాము చెప్పిన చదువే చదవాలి... అంటూ కండిషన్లు పెట్టే తల్లిదండ్రులను చూసిన శ్రీవల్లి శకుంతలమ్మ అన్ని కండిషన్లు పెడుతూనే ప్రేమతో, అనున యంగా చెప్పటం, కొడుకుతో మాట్లాడే తీరు శ్రీవల్లిని ముగ్ధురాలిని చేసింది. ముఖ్యంగా ఆ పిల్లలు కూడా తల్లిమాటలు వినటం బాగా నచ్చింది శ్రీవల్లికి.

ఆ మరుసటి రోజు ప్రయాణమవుతుంటే శకుంతలమ్మ శ్రీవల్లికి చీర, రవిక బొట్టుపెట్టి ఇచ్చింది.

ఇప్పుడెందుకివన్నీ అంటున్నా వినిపించు కోలేదు.

"అమ్మాయ్! శ్రీవల్లీ! మీ ప్రేమ, పెళ్ళి ఇలా మీరు మా ఇంటికి రావటం కూడా భావితరం వారు చదివి తెలుసుకునేలా చేశాను" అన్నాడు దుశ్యంతరావు.

"హతవిధీ! మనమప్పుడే రాగిరేకుల మీది కెక్కి భూస్థాపితమయ్యామన్నమాట!" గొణి గాడు శ్రీవల్లితో సుబ్బారావు.

"ష్!" అంది శకుంతలమ్మ నోటిమీద వేలేసు కుని బావగారు వింటారన్నట్టు. ఇంకా కొద్ది రోజులు శకుంతలమ్మ సమక్షంలో వుంటే బావుండుననిపిస్తోంది. అనుకుంటూనే అందరి కీ టాటా చెప్పి, ఎర్రబస్సు ఎక్కారు శ్రీవల్లి, సుబ్బారావు.


✦✦✦

"ఏమిటండీ! ఏమైంది?... ఎంతవరకు వచ్చింది మీ గర్ల్‌ఫ్రెండ్ అన్వేషణ" అడిగింది కళావతి హనుమంతును.

"సాగుతోంది నా అన్వేషణ..." అన్నాడు హనుమంతు ఉత్సాహంగా.

"అలాగా! వివరంగా చెప్పండి" అంది కళా వతి.

"చెప్పటానికేం లేదండి! ఇప్పుడు దేవేంద్ర, ఆర్తిగారి దగ్గరికి మూడుసార్లు వెళ్ళాను.



వెళ్ళినపుడంతా ఐదొందలు ఫీజు ముట్టచెప్పి వచ్చాను. మొదటిసారి వెళ్ళినప్పుడు నా పేరు మంత్‌గా మార్చుకోమని సలహా ఇచ్చారు. అది అమలు జరిపేటప్పటికి తలప్రాణం తోక కొచ్చింది."

"అవునా! పేరు మార్చుకోవటంలో అంత కష్టం వుందా?"


"మెల్లగా అంటారేంటండి బాబూ! కనప డిన ప్రతివాడికి నా పేరు మంత్, హెచ్.మంత్ చెప్పానా? వెధవలు ఏమంత్? జనవరి మంతా? ఫిబ్రవరి మంతా అంటూ గేలి చేస్తు న్నారు. అయినా తట్టుకున్నాను. కొన్నిరోజులు నోర్లు నెప్పి పుట్టేలాగా చేసి నోరు మూసు కున్నారు."

"ఇంతకీ... హెచ్.మంత్ అంటున్నారా లేదా?"

"ఎవడో నూటికొకడంటున్నారు. మిగతా వాళ్ళంతా ఒరే హనుమంతూ అని పిలిచి మళ్ళీ నాలుక్కరుచుకుని 'మంతూ' అంటూ దీర్ఘాలు తీసి నా పేరును ఖూనీ చేసేస్తున్నారు. సరే ఎలాగో తగలడదాం అనుకుని రెండో సలహా కోసం వెళ్ళాను."

"అయిదొందలిచ్చారా?"

"ఆహా! నేను తప్ప వారికీ మధ్య కేసులు న్నట్లు లేదు. నేనలా ఇచ్చి రాగానే ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని బిర్యానీ తిందామంటూ వెళతారు."



"వాళ్ళ గొడవ మనకెందుకు లెండిగానీ రెండో సలహా ఏమిచ్చారు?"

"అందరూ నిన్ను గుర్తించాలన్నారు."

"అదేమిటి? మిమ్మల్ని గుర్తుపట్టక పోవట మేమిటి? కొంపదీసి మొహాన్ని ప్లాస్టిక్ సర్జరీ చేసుకోమన్నారా?" అడిగింది కళావతి.

"గుర్తింపంటే అదికాదు. నన్ను చూడగానే అతడే హెచ్.మంత్, ఆయనే హెచ్.మంత్ అని జనాలు చెవులు కొరుక్కోవాలిట. ఆ చెవులు కొరుక్కోవటం అమ్మాయిల దృష్టిలో పడాలిట. అపుడు కచ్చితంగా అమ్మాయిలు నా వెనకా తలే పడతారుట."

"అరె! మంచి ఐడియా ఇచ్చారు. సరే! ఇంత కీ జనాలు చెవులు కొరుక్కోవటానికీ, అమ్మా యిలు వెంటబడ్డానికీ ఏం చెయ్యాలిట?"

"అమ్మాయిలు ఎక్కువగా అటెండయ్యే ఫంక్ష న్లకు, మీటింగులకు చాలా లేటుగా వెళ్ళాలట. అపుడందరూ నావేపు చూస్తారుట. ఇంకా ఫంక్షను గానీ, మీటింగు గానీ పూర్తి కాక ముందే, ఎవరూ చూడకుండా జేబులో వున్న సెల్‌ఫోన్ అరిచేలా చేసి, హడావిడిగా లేచి వాచి చూసుకుంటూ 'హలో! ఇప్పుడే వచ్చేస్తు న్నా! నేనిటునించి ఇటే ఎయిర్ పోర్టు కొచ్చేస్తా! నువ్వటునించి అటు వచ్చెయ్యి, ప్లీజ్! పూల దండల హడావిడి వద్దయ్యా బాబూ! అంటూ స్టయిల్‌గా వెళ్ళాలిట."

(సశేషం)







నీ పథకం పసిడి కాను

ఎస్. లోవరాజు
9491153611

అనగనగా హైదరాబాద్‌లో ఒక అందమైన ఆఫీసు. ఆ ఆఫీసులో రెండు ప్రక్క ప్రక్కనే ఉన్న కాబిన్‌లు. ఒకటి రవిది. రెండవది శశిది. ఇద్దరూ అందమైన, తెలివైన, గడసరియైన మొదలైన విధాలయిన వారు.

"ఇంకేం! ఇద్దరూ ఒకరినొకరు గాఢంగా... ఘోరంగా ప్రేమించేసుకొంటారని మీరంటారు. మీరేంటి!... అందరిది అదే మాట. ఇంతమంది తమ మీద పెట్టుకున్న అభిప్రాయ ఆశల్ని, ఆశయాలనీ వమ్ము చేయకూడదనే సదుద్దేశంతోనేమో వాళ్ళు నిజంగానే ప్రేమించేసుకుంటూ... న్నారు.



హీరో, హీరోయిన్లన్నాక ప్రేమించు కోవడం సహజమే. కాని వీరిదో విచిత్ర ప్రేమకథ. ఏంటంటే ఇద్దరూ హృద యంలో గాఢంగా ప్రేమించుకొంటు న్నారు. కాని బయటకి మాత్రం చెప్పరు. ఒకరికి తెలియకుండా ఒకరు చూసుకుంటారు. వరి మూగ ప్రేమికులన్నమాట.

"ఈ కలికాలంలో కూడా ఇదేం పోయేకాలం" అని నన్నడుగుతారేమయ్యా బాబు! నాకు మాత్రం ఏం తెలుసు... ఏమో? మొహమాటమో, అహం భావమో టన్నులకొద్దీ ఉన్నాయేమో. బహుశా ముందు చెప్పిన వారు తరువాత చులకనైపోతారనే భయ మేమో. ఏది ఏమైనా, ఏమి ఏదైనా కాలం ఆగదు కదా. బ్రేకుల్లోని బండిగా బోల్ట్ కంటే ముందుగా పరిగెడుతుంది.

పెళ్ళి చేసుకోమని, సంబంధాలు చూస్తామని ఇద్దరి ఇంట్లోనూ ఒకటే పోరు.

మగవాడు కావడం వల్ల రవి యొక్క సహ నం తొందరగానే, సర్వ సాధారణంగానే చచ్చి పోయింది.

ఇక లాభం లేదని ఏదో ఒకటి చెయ్యాలి అనుకున్నాడు. ఏంటంటే, శశి తానంతట తానుగా తనే ముందర తనకి ప్రపోజ్ చెయ్యా లి. అలా చెయ్యాలంటే ఏ పథకమెయ్యాలా అని తెగ ఆలోచించాడు. ఎంత చించినా ఏ పథకము మదిలో మెదల్లేదు.


కాని పథకము అనగానే అడుక్కుతిన్నా ఐదుంపావు అడుగులున్న ఆజానుభావుడు అయిన ఫ్రెండు పద్మారావు అప్పుడే పంకం నుండి పుట్టిన పద్మపు ముఖంతో తళుక్కున రవి హృదయంలో మెరిసాడు.

పథకాల పద్మారావు అలియాస్ పద్మారావు పథకం వేశాడంటే పదిహేను, పది అయిన, పది వందయినా పారాల్సిందే. అంతటి కార్య దక్షత, పథక ప్రావీణ్యత గలవాడు.

పద్మారావు వృత్తి పథక రచన. తన దగ్గర

కొచ్చిన జనాల కష్టాలను శ్రద్ధగా విని, వాటికి పథకాలు ఉపదేశించి వారు వద్దని వారించినా వినకుండా వెంటపడి మరీ వెయ్యి, రెండువేలు లాక్కుని తన పొట్ట పోసుకుంటాడు. ప్రేమికుల కోసం స్పెషలు పాకేజీలు కూడా ప్రకటించాడు.

పోతే (కథలోకి) రవి, 'పథక ప్రవీణ' బిరుదాంకితుడైన పద్మారావుని సంప్రదించి అయిదొందలు సమర్పించి ఒక గొప్ప పథకాన్ని పొందాడు. ఆ పథక రచన ప్రకారం– రవి తన ఆఫీసులో శశికి వినిపించేలా ఫోన్ మాట్లాడుతున్నాడు.



"హల్లో! పెళ్ళిళ్ళ పెంటయ్యగారా! నేనండీ రవిని! ఆఁ!! ఆ రవినే... నేను చెప్పిందేం చేశారు... ఏంటంటారేంటండీ... నాకో మంచి పెళ్లి సంబంధం చూడమన్నాను కదా..."

పరాకుగా పని చేసుకుంటున్న శశి ఒక్కసారిగా రవి వైపు చూసింది.

ఆమె ముఖంలో బోలెడు ఆశ్చర్యం, కాస్త అనుమానం. ఇలా రకరకాల హావభావాలు ఫెడేళ్మని పెల్లుబికాయి. రవి ఆమె మనోభావాలను గమనిస్తూ సంభాషణను కొనసాగించాడు.

"ఆఁ!... ఏంటీ...అదే పనిలో ఉన్నారా!... మంచిది. మంచిది. ఆ అమ్మాయా?! చెప్పాను కదండీ అమ్మాయి అందంగా, వందనంగా ఉండాలి. కోపాలు, అహాలు, ఇహీలు ఉండకూడదు... తొందరగా మంచి సంబంధం చూడండి బాబు. మర్చిపోకండి. ఉంటాను మరి. లేటు చేస్తే మీకే నష్టం. నేను వేరే చూసుకోవల్సి వస్తుంది. సెలవు! " అని ఫోన్ కట్ చేశాడు.

అప్పటి వరకూ కోపంతో ఊగిపోయిన శశి, సర్రున లేచి గిర్రున తిరిగి వడివడిగా అడుగు వేస్తూ వెళ్లిపోయింది. పోతూ, పోతూ ఒక మూతి విరుపు విరిచి ఒక కోపపు చూపు చూసి మరీ వెళ్ళింది.


రవి ముసి ముసి నవ్వులు నవ్వుకొని ఈ పథకం ఇంత బ్రహ్మాండముగా పని చేసినందుకు ఆనందంతో ఉబ్బిపోయి... తరువాత జరుగబోయే ప్రణయ పరిణయాన్ని తలుచుకుంటూ మేఘాలలో తేలిపోతూ... ఇంటికి పోయాడు.

కాలగర్భంలో ఒక వారం కలిసిపోయింది.

తన స్పందనకి శశి నుంచి ఎలాంటి ప్రతిస్పందనా లేదు. న్యూటన్ మూడో నియమాన్ని తప్పని ఋజువు చేస్తుంది. ఏం జరిగిందో అర్థంకాక రవికి బుర్ర హీటెక్కిపోయింది.

వీటన్నిటినీ సమాధాన పరుస్తూ ఒకరోజు రవికి ఒక ఫోన్ కాల్ ఒక పరిచితుడి నుండి వచ్చింది.

మేటరేంటంటే శశిది ఆరోజే నిశ్చితార్థమని, శశిపై ఆశను వదులుకుంటే మంచిదని. రవి భోరున ఏడ్వబోయి మగవాడు పబ్లిక్‌లో ఏడ్వకూడదని... పెద్దలు చెప్పిన సలహా గుర్తొచ్చి...






తమాయించుకొన్నాడు.

అసలు దీనంతటికీ కారణం ఆ పద్మారావు దిక్కుమాలిన పథకమే. "వాడు కాని ఇప్పుడు కనబడితే..." అని పళ్ళు కొరికాడు రవి.

"ఆఁ! కనబడితే ఏం చేస్తావోయ్" అన్నట్లు ఎదురుగా పద్మారావు ఇకిలించుకుంటూ వచ్చాడు.

రవి, పద్మాన్ని చితక్కొట్టాలనుకున్నాడు. కాని, పోనీలే ఫ్రెండే కదా అని ఆలోచించి కొట్టకుండా రాయడానికి వీలులేని స్వేచ్ఛ మయిన అచ్చ తెలుగు తిట్లను తిట్టి ఊరు కున్నాడు.



"పొగడ్తలు చాలు... వెధవ అభిమానం నువ్వును. అసలేం జరిగిందో చెప్పి ఏడు" అన్నాడు పద్మం.

రవి విషయాన్నంతటిని విషాదంగా విశదీ కరించాడు.

పద్మం ఏదో ఆలోచించి ఒక్కసారిగా వెలుగి పోతున్న మొహంతో-

"బాధపడకోయ్! బ్రహ్మాండమైన పథకం ఉంది" అన్నాడు.

"ఆపరా దరిద్రా! వెధవ పథకాలు! ముందు చేసిన ఘనకార్యం మరచిపోయావా! ఇప్పుడేం కొంపలు ముంచబోతున్నావ్".

"కొంపలు మునగవు లేవోయ్! వెలిగి పోతాయి. దీపంలాంటి పథకమే అనుకో. హిట్టు సిన్మా కథలాంటిదనుకో...." అన్నాడు పద్మారావు రవి పర్సువైపు చూస్తూ.

"అఘోరించింది చాలు. ఎంతో చెప్పు".

"రవిగాడు మంచి బాలుడు. ఇట్టే అర్థం చేసేసుకుంటాడు. అందాకా ఓ అయిదొంద లియ్యి. మిగతాది తరువాతిద్దువుగాని. ప్రాణ స్నేహితుడువి కాబట్టి ఓ పదిరూపాయలెక్కు విచ్చినా నేను ఏం అనుకోనులే" అని పద్మా రావు అయిదొందలు లాక్కుని పథకం వివరిం చాడు. వెంటనే ఇద్దరూ శశీ నిలయానికి పలా యనం చెందారు.

శశినిలయం కోలాహలంగా, గొప్ప హడా వుడిగా ఉంది. రవి గబగబా లోపలికి వెళ్ళి "ఆపండి" అన్నాడు గట్టిగా.

అందరూ వారి వారి పనులు ఆపి ఒక్కసారి రవివైపు చూశారు.

లోపలినుంచి శశి కూడా వచ్చి చూసింది.

శశి జనకుడు జగ్గారావు లోపలి నుంచి హడావుడిగా వచ్చి రవిని చూసి "ఎవరు బాబు నువ్వు. ఏంటి విషయం" అన్నాడు.

రవి విషయం అంతా చెప్పాడు.

జగ్గారావు నిదానంగా విని- "ఓహో! రవి అంటే నువ్వేనా! మా అమ్మాయి అంతా చెప్పిం ది. కాని నువ్వు వేరే సంబంధము ఏదో చూసు కుంటున్నావని చెప్పిందే..." అన్నాడు.

రవి కంగారు పడుతూ- "అదా అండి ... అంటే... అన్నాలేండి... కానీ అదంతా ఉత్తు త్తినే. ఓయదవచ్చిన యదవ సలహా వల్ల అలా చెప్పాను. కాని శశి అంటే నాకు ప్రాణం సార్" అన్నాడు.


జగ్గారావుగారు రవిశశిల పెళ్ళికి తన అంగీ కారం తెలిపారు. రవి చాలా సంతోషించి-

"థాంక్స్ అంకుల్! మా వాళ్ళతో మాట్లాడి తీసుకొస్తా" అన్నాడు.

"అక్కర్లేదురా! మేమిక్కడే ఉన్నాం" అని లోపలి నుంచి నవ్వుతూ వచ్చారు రవి నాన్న నారాయణరావు సతీసమేతుడై.

రవికి బుర్ర గిర్రున తిరిగింది. ఏం జరుగు తుందో అర్థం కాలేదు.

"నాన్నా! మీరేంటి ఇక్కడున్నారు" అన్నాడు



హాశ్చర్యంగా.

"మా కోడలి నిశ్చితార్థానికి మేం ఉండక పోతే ఎవరుంటారోయ్" అన్నారు నారాయణ రావు.

"అంటే... మీకు ... ముందే ... "

"అంతా తెలుసులేవోయ్. నీ వేషాలన్నీ చెప్పాడు నీ ఫ్రెండు పద్మారావు. ఈ పథకము ఆయనదే. దీని పేరు... " అని గెడ్డం గోక్కుంటూ ఆగారు నారాయణరావు ఆలోచిస్తూ.

"రెట్టించిన ఉత్సాహంతో ముందుకొచ్చి "నిశ్చితార్థ పథకమండి" అన్నాడు పద్మారావు.

రవి స్వల్పకాలం పాటు షాక్‌కి గురయ్యాడు. "దుర్మార్గుడా! కూడు పెట్టిన వాడినే జోడుతో కొడతావా?" అన్నట్లు చూశాడు.

"ఏం చెయ్యను బ్రదర్!... వృత్తి ధర్మం" అన్నట్లు చూశాడు పద్మం.

"పిల్లలిద్దరూ ఒకరినొకరు ఇష్టపడ్డారు. కాబట్టి మిగతా కార్యక్రమాలు ప్రారంబిద్దాం" అనుకున్నారు నారాయణ, జగ్గారావులు.

అందరూ అనందంలో మునిగి తేలుతున్నారు. ఇంతలో రవికి ఏదో గుర్తొచ్చి పద్మారావు ప్రక్కకు వెళ్ళి, డొక్కలో గిల్లాడు.

'ఈ నిశ్చితార్థ పథకానికి ఎంత లాక్కున్నావురా" అని అడిగాడు రవి మెల్లగా పద్మారావు.

"వెయ్యుడిగాను బ్రదర్. అయిదొందలే వచ్చింది. మిగతాది నువ్వే ఇవ్వాలి" అన్నాడు.

"ఎవరినిరా"

"ఇంకెవరూ. నీ ప్రాణేశ్వరిని"

రవి ఎదురుదెబ్బ అంటే ఏంటో రుచి చూశాడు.

శశి చాలా గట్టిది అనుకున్నాడు.

"ఓకే. బ్రదర్. నాకో అర్జెంట్ పథకం ఉంది. నే వెళ్తాను" అన్నాడు పద్మారావు.


"ఇదేం! దరిద్రగొట్టు పథకంరా?" అన్నాడు రవి నీరసంగా.


"కళ్యాణ పథకం కొంచెం కాస్ట్లీది. ఓ అయిదారువేలు రావొచ్చు. ఓ ఇద్దరికి పెళ్ళి చేయాలి. వస్తాను మరీ. నా బాకీ మర్చిపోకు" అని ప్రభుత్వ పథకంలా చల్లగా జారుకున్నాడు పద్మారావు.


"ఓరి! నీ పథకం పసిడి కానూ..." అనుకున్నారు అంతా ఒక్కసారిగా.

హైటెక్ పెళ్ళి సందడి

ARUN









మీ యింట్లో పెళ్ళికి ఏంటి స్పెషాలిటీ?

డా॥ వై. దివాకర్
94403 40484

తమ తమ యిళ్ళల్లో జరిగే ప్రతి పెళ్ళికీ, ఓ ఐడింటిటీ వుండాలన్న తపన ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతుందనడంలో సందేహం లేదు. తాహత్తును బట్టి ఆకాశంలోనూ, నీటి అడుగునా కూడా పెళ్ళిళ్ళు జరిగిపోతున్నాయని మనకందరకూ తెలుసు. పెళ్ళి కార్డు దగ్గర్నుంచి మెనూ వరకు, రెసెప్షన్ నుంచి మనువు వరకూ (ఇప్పుడంతా తెల్లవారు జాము ముహూర్తాలే కదా. గనుక రెసెప్షన్ తర్వాతే పెళ్ళి) తమదైన శైలి వుండాలన్నా తాపత్రయం వల్ల క్రియేటివిటీ కూడా పెరుగుతుంది.





ఇక ఆహ్వానాల నూతనత్వాన్ని ఆహ్వానిం చాల్సిందే. వెడ్డింగ్ కార్డ్‌తో పాటు ఒహోయన పెళ్ళిపాటల ఆడియో సీ.డీ యిస్తే ఆ తర్వాతా యన అవే పాటల వీడియో డీవీడిలిస్తాడు. కార్డుల్లోనే మన గొంతుల్తో ఆహ్వానం రికార్డ్ చేసిన చిప్ అంటించేసి పోస్ట్‌లో పడేస్తే 'పాపం ఆయనెంత బిజీయో కదా? పర్సనల్‌గా రాలేక పోయినా పర్సనల్ టచ్ యిచ్చాడని, బోల్డు సంబరపడిపోతారు. ఆ విధంగా అందరిళ్ళకు వెళ్ళే శ్రమ, ఆ మేరకు ఖర్చు కూడా కలిసొ స్తుంది. ఇవి కాక, పెళ్లి పత్రికతో పాటు వెడ్డింగిన్నెలూ, వెండి పళ్ళాలూ యిస్తున్నారంటే తమరింతకంటే ఖరీదైన గిఫ్టు పట్రావాల్సుమా అని మనని హెచ్చరిస్తున్నారన్న వాట.

ఇలాంటి కొత్త కోవాలోకొచ్చే పెళ్ళి ఇటీవల జరిగింది.

ఈ జనరేషన్‌కి అర్థమయ్యేలా రాయాలంటే దట్‌మాన్ ఈజ్ స్టింకింగ్‌లీ రిచ్ గై... పాత తరం పాఠకులకైతే ఆయనొక కుళ్ళు వాసన కొడ్తున్న నల్లధనాధిపతి అంటే చాలు – అర్థమై పోతుంది.

ఆయనకు ఒక్కగానొక్క కూతురూ, ఒక్కగా నొక్క బామ్మర్ది ఉన్నారు. ఇది గ్యారంటీ. భార్య విషయానికొస్తే ఒక్కగానొక్క అని నొక్కి వక్కా ణించలేను. ఎందుకంటే నాకాయన పక్క గురించి పక్కాగా ఏ మాత్రం తెలీదు. బామ్మర్ది మాత్రం అతి తెలివి ప్రదర్శించే అత్యంత అమాయక తింగరి. పెద్దాయనకు అమాత్యుడు కూడానూ. ఏ పనికైనా సరే, ఈ పనికి మాలిన వాడిమీదే ఆధారపడ్డం ఆయనకు అలవాటు. కూతురి పెళ్ళికి ముహూర్తం మూడ్నెల్ల ముందే ఫిక్సైపోయింది. ఆయనకీ మధ్యనే కొత్త ధనా నికే కాక కొత్త దనానిక్కూడా ఇంపార్టెన్స్ యివ్వడం అవసరమని తెలిసిపోయింది.

బామ్మర్దిని పిలిచి– "అమ్మాయి పెళ్ళి ఎంత గొప్పగా జరిపిస్తావో తెలియదు. కానీ నాక క్కడ, ఎక్కడ చూస్తే అక్కడ, కనిపించాల్సిం దొక్కటే. ఒకే ఒక్కటి. అది నావల్టీ! అర్థమైంది కదా? అన్నాడు.

అవతలివాడు ఆలోచనివ్వాలే కానీ దాని మీద రెచ్చిపోయి ప్రపంచాన్నే పుచ్చిపోయేలా చేయడం బామ్మర్దికి పుట్టక ముందునుంచీ

వచ్చిన విద్య.

మూడ్నెల్ల తర్వాత రెసెప్షన్ సాయంత్రం అతిథులందరూ తంబలు... తంబలుగా రాసా గారు. అందమైన అమ్మాయిలు వెల్‌కమ్ డ్రింక్ అంటూ కప్పుల్లో టీ లందించారు. ఇదేదో వెరైటీగానే వుందని కొందరు సరిపెట్టు కున్నారు. కొందరైతే ఈ విషయంలో పెద్దా యన్ని మెచ్చుకున్నారు కూడా.

వేదిక మీద చిన్న సైజు సోఫాలో ఒకరి కొకరు రాచుకునేలా వధూవరుల్ని కూచో పెట్టారు. పెళ్ళి కాదు కనీసం పెటాకులైనా కాకముందే తాళి, పంచెలు కట్టుకోకముందే ఆలీమొగుడులు కాక పూర్వమే ఇలా అక్రమ సంబంధాన్ని పబ్లిక్‌గా అంటగట్టడం వాళ్ళకి ఇబ్బందిగానే అనిపించింది. ఈ లోగా క్యూకట్టిన ఆహ్వానితులంతా... వాళ్ళిద్దరిమీదకు దండ యాత్ర మొదలెట్టారు.

అక్కడ కూర్చున్నవారికి ఇంకోసారి టీ సర్వ్ చేయబడింది.

వెంటనే 'బఫే' అన్నది రొటీన్ అయిపో యిందని... కూర్చీలు పొడుగాటి టేబుల్స్ వేశారు. ముందుగా మనిషికో లోటా వరసాగ్గా పెట్టుకుంటూ ఒహాయన వెళ్ళిపోయాడు.

ఆనక ఇద్దరు మనుషులు ఓ పెద్ద గుండి గను మోయలేక మోసుకొస్తూంటే మూడో ఆయన పొడుగాటి పెద్ద గరిటెను అందులోకి ముంచి... దాన్లోని టీని లోటాల్లోకి వేయ సాగాడు. ఇంకోటీ...మరోటీ... అంటూ తాగ గలిగిన వాళ్ళ లోటాలకే లోటు రానీకుండా



"ఉద్యోగం వచ్చింది కదా! పెళ్ళి చేసు కోరా బ్రతుకు హాయిగా ఉంటుంది." చెప్పాడు మురళి ఫ్రెండ్ రమేష్‌తో.

"నీవు మనసులో ఒకటి పెట్టుకుని, బయటికి ఇంకోటి చెప్పే అలవాటుని ఇంకా మానలేదన్న మాట" గుర్రుగా చూస్తూ అన్నాడు రమేష్. **-లకనం మూర్తి**

అయిదారు సార్లు కూడా టీ వడ్డన జరిగింది.

పసిపిల్లా పాపల్తో వచ్చిన వాళ్ళకి వాళ్ళు తెచ్చుకున్న పాలసీసాల్లో టీ పోసి ఆ పీకల్తో వాళ్ళు పీకల్దాకా తాగే ఏర్పాట్లు కూడా బామ్మర్ది దగ్గరుండి చూసుకున్నాడు.

మెతుకు లేక, మింగలేక, కక్కలేక, బిక్క చచ్చిన అతిథులంతా బ్రేవ్‌మని రాని త్రేన్పులు లేచి చేతులూ, మూతులూ కడుక్కోవలసిన అవ సరం కూడా లేదు కనుక ఎగ్జిట్ వైపుకి వడిగా నడవసాగారు.

అక్కడ మళ్ళీ బామ్మర్ది ప్రత్యక్షమై వక్కపొడి, చెక్కపొడి, కొండొకచో మొక్కుబడిగా ముక్కు పొడి యిచ్చే ఆచారాన్ని బ్రేక్ చేసి వెళ్తున్న ప్రతి ఫ్యామిలీకో టీ పొడి ప్యాకెట్టు చేతిలో పెట్టి 'రిటర్న్ గిఫ్ట్' అని నవ్వుతూ సాగ నంపాడు.

తెల్లార్జాము ముహూర్తానికి పట్టుమని పది పట్టుచీరలుంటే గొప్ప. వధువు జుట్టు పైకెత్తి పట్టుకున్నా, ఆర్య సమాజ పెళ్ళేమో, హోమం పొగలో ఎవరెవరనేది సరిగ్గా కనబడక పూజారి మెళ్ళో తాళి కట్టడంతో తంతు పూర్తయింది. నేనిక్కడున్నానంటూ పొగ తెర వెనుక నుంచి తెరల తెరలుగా వధువు దగ్గుతున్నా, డోలు సన్నాయి మోతల్లో వరుడికేం వినిపించినట్టు లేదు.

ప్రక్కరోజు భార్య నిశితంగా గమనించి పూజారిగార్ని శాపనార్థాలు పెట్టాక పెద్దాయన తాలూకు ఆస్థాన మంగలి ద్వారా ఆ మంగళ సూత్రాన్ని పంపించేశాడు. వాళ్ళ కెదురుపడ్డా నికి సిగ్గుపడ్తూ.

ఇలా అంతా అయిపోయాక బామ్మర్ది పెద్దా యనకు లెక్కలు చెప్పాడు. గత మూడు నెలల్లో తనెలా 'నావల్' అనే టీ కంపెనీ పెట్టి, బజార్లో వాహ్ తాజ్‌లు, చార్మినార్‌లెన్నున్నా పెళ్ళిలో ఎక్కడ చూసినా నావల్టీ ఉండాలని ఆయన కోరుకున్న కోరిక తీర్చడానికి తనెంత కష్టపడ వలసి వచ్చిందీ ఏకరువు పెట్టుకొని మొత్తానికి టీపీ మధురమని తేల్చి పారేశాడు.

అప్పట్నుంచీ మాట పడిపోయిన పెద్దాయ నకు ఏ టీట్‌మెంట్... ఛఛ...ట్రీట్‌మెంట్ ఇవ్వాలో తెలీక లేటెస్ట్ ఈయన్ 'టి' జర్నల్స్‌లో క్లారిటీ కోసం వెదుక్కుంటున్నాను.








1999, కలియుగాంతమంటూ విపరీతమైన దుమారం రేగిన సంవత్సరం... అప్పారావు అప్పటివరకూ తన కొడుకు అచ్చిబాబుకి వాళ్ళ మేనకోడలు అనంతలక్ష్మినిచ్చి పెళ్ళిచేస్తాననేటోడు. సరిగ్గా అప్పుడే అచ్చిబాబుకి అమెరికాలో ఉద్యోగం రావడంతో ప్లేటు ఫిరాయించేసాడు. దానికి తోడు అచ్చిబాబు కూడా అప్పుడే పెళ్ళి చేసుకోనని చెప్పేయడంతో చేసేదిలేక అనంతలక్ష్మికి వాళ్ల అమ్మానాన్న వేరే సంబంధం చూసి పెళ్ళి చేసేసారు.

◆◆◆

ఓ పద్నాలుగేళ్ళ తర్వాత...

"ఇక్కడున్న తెలుగోళ్లంతా నన్ను 'కాయ్... కాయ్... బెండకాయ్...' అంటూ ఏడిపిస్తున్నారు... మీరేమో మూడేళ్లనుంచి అదిగో... ఇదిగో... అంటూ ఒక్క పెళ్ళిసంబంధం కూడా చూడలేకపోయారు..." అన్నాడు ఫోన్లో అచ్చిబాబు అమెరికా నుంచి.

"మమ్మల్నేం చేయమంటావ్..? నువ్వేగా కోట్లు సంపాదించాలి...సెటిల్ అవ్వాలీ అంటూ ముద్ది కిందకి ముప్ఫై తొమ్మిదేళ్ళు తెచ్చుకున్నావ్! ఇక్కడా అంటున్నారు- 'అప్పారావూ! నీ కొడుక్కింకా పెళ్ళి చేయవా? అని... మేమూ తలెత్తుకోలేకపోతున్నాం"



"ఏమో... నాకవేమీ తెలీదు... నెక్స్ట్ మంత్ వస్తున్నాను... ఏదో సంబంధం చూడండి... వారం రోజుల్లో అన్నీ అయిపోవాలి... అసలకే నాకు సెలవల్లేవ్...బై!" అంటూ ఠపీమని ఫోన్ పెట్టేసాడు.

"హలో...హలో..."

"పెట్టేసాడు॰ పిల్లనివ్వడానికి ఒక్కడూ ముందుకు రావడం లేదు. ఎలారా భగవంతుడా... అని మనం బుర్రలు బ్రద్దలు కొట్టుకుంటుంటే...వీడేమిటే... డెడ్ లైన్లు పెడుతున్నాడు." అన్నాడు అప్పారావు ప్రక్కనే ఉన్న వాళ్లావిడ అలివేలుతో.

"నలభై దగ్గర పడుతున్నా అమెరికా అచ్చిబాబుకి పెళ్ళి కాకపోవడం... ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఒక్క సంబంధం కూడా కుదరకపోవడం... చివరకి ఎదురు కట్నం ఇచ్చి పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడినా ఎవరూ ముందుకు రాకపోవడం.... వీటన్నిటితోనూ అప్పారావు, అలివేలు దంపతులు విసిగిపోయి ఆఖరి ప్రయత్నంగా లంబా..లంబా టీవీని ఆశ్రయించారు.'

◆◆◆

"తెలుగింటి అమ్మాయిలకు అమెరికా అబ్బాయిలతో లైవ్ లో పెళ్ళిళ్లు కుదుర్చుకునే చక్కటి

అవకాశం... లంబా..లంబా టీవీ వినూత్న ప్రయత్నం... ఇప్పటి వరకూ అన్ని టీవీల లోనూ కేవలం పరిచయకార్యక్రమాలు మాత్ర మే జరిగేవి... కానీ మా లంబా..లంబా టీవీ ఏకంగా లైవ్‌లోనే పెళ్ళిళ్లే కుదిర్చేస్తుంది... ఈ నాటి మొదటి.. అమెరికా అబ్బాయి.. అచ్చి బాబు ఫ్రమ్ అమెరికా... (పెద్దగా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్), వాళ్ల తల్లి తండ్రులు అప్పారావు... మరియు అలివేలు... మన స్టూడియోలో ఉన్నారు. వెల్కం సర్!... వెల్కం మేడం!!... కూర్చోండి... చెప్పండి సర్.! కాల్ వచ్చేలోగా మీ గురించీ.... మీ అబ్బాయి అచ్చిబాబు గురించీ...." అంటూ యాజ్ యూజువల్ గా పళ్లన్నీ బయట పెట్టింది ప్రఖ్యాత యాంకర్ పళ్ళశ్రీ.

"మావాడు గురించి ఏం చెప్పినా తక్కువే నమ్మా... మా అలివేలు వాడు ఎల్కేజీ చదివేట ప్పుడే అమెరికా వెళ్లిపోతాడని ఫిక్సయిపోయిం దనుకో...." అంటూ జబ్బలూపుతూ ఇక ఇక మన్నాడు అప్పారావు.

"వ్వాట్...!" ఆశ్చర్యంగా వయ్యారాలు పోయింది పళ్ళశ్రీ.

"అవునమ్మా!... చిన్నప్పుడు వాడికన్నీ అమె రికా జెండా ఉన్న లోచెడ్డీలూ... లోలాగూలే వేసేదాన్ని..." అంది అలివేలు కూడా పకపక లాడుతూ.



"నేను ఒక భర్తగా... భార్యను ముద్దు పెట్టుకోవటం తప్పా యువరానర్?" ఆవేశంగా అన్నాడు రాంనాథ్ బోన్లోంచి.

"నీవు ఒక భర్తవే అయినా... ఆమె మీ ఎదురింటాయన భార్య కనుక...ఇది ముమ్మాటికి తప్పే!" అంతే ఆవేశంగా అన్నారు జడ్జిగారు.

-లకనం మూర్తి

ఆశ్చర్యంతో- "అయ్యో... అయితే అమ్మా... అన్నయ్యకి మరి ఇప్పటి వరకూ పెళ్ళెందుకు చేయలేదో?"

"అన్నయ్య' ఏమిటమ్మా! వాడు నీ తమ్ముడు లాంటోడు అయితేనూ... వాడికి వయసేమీ ముదిరిపోలేదమ్మో! మనం అనుకుంటాం గానీ అసలు నలభై ఏళ్ళు వచ్చేదాకా పెళ్ళే చేయ కూడదు... కేరళా వాళ్ళు చూడు... ఏజ్ బార్ అయిపోయినా గానీ సెటిల్ అయ్యే దాకా పెళ్ళి ఊసే ఎత్తరంట... మనవాళ్ళే ఊరికే కంగారు పడిపోతారు." అంది ఉక్రోషంగా అలివేలు.

"ఓకే... ఓకే! మనం మీ అబ్బాయి గురించి మరిన్ని విషయాలు ముచ్చటించుకునే ముందు బోసీవారిలంక నుంచి కాలర్ లైనులో ఉన్నా రు. ముందుగా వారితో మాట్లాడదాం. సర్! చెప్పండి... వీళ్లే అచ్చిబాబు తల్లితండ్రులు... అప్పారావు, అలివేలు. మీరు ఏం అడగాలను కుంటున్నారో నిర్మొహమాటంగా అడగండి".

"నా పేరు సత్తిబాబండీ... అందరూ నన్ను కత్తిబాబంటారు...అంటే నేను కొంచెం ఉన్న దున్నట్టు మాటాడేత్తాననమాటండీ... అందు కనమాటండీ... మాది గోదారి జిల్లా అండి... మా యావిడ పేరు సత్తవతండీ.. కూతురు పేరు సన్నాసమ్మండీ... అయితే అబ్బాయిది అమెరికాలో ఏం ఉద్యోగమో?... పెట్రోల్ బంకా...! డిపార్టెంటల్ స్టోరా..!! అనండీ."


"పెట్రోల్ బంకూ... స్టోర్సులోనూ పని చేయాల్సిన ఖర్మ మావాడికేంటండీ." అన్నాడు అప్పారావు కాస్త కోపంగా.

"అంటే... అక్కడకెళ్లినెంటనే ఉద్యోగం దొర కకపోతే అందరూ చేసేది అదేనంట కదండీ.. ఇక్కడంటే నామోషీ అంటగానండీ అమెరి కాలో అనే సరికి అదేదో ఇంగ్లీషు పదమండీ... మా ఫ్రేండ్ అనేటోడు అదీ.. అదీ.. ఆఁ... గుర్తొచ్చింది... డిగ్గినిటీ ఆఫ్ లేబర్ అంటూ సొల్లు కొడతార్రా అని... నిజమేనేటండీ?"

"ఏమో అయ్యేమీ మాకు తెలీదండీ మా వాడు... సా...ఫ్ట్ వేర్...!"

"ఏమిటో... సరిగ్గా వినపట్టల్లేదండీ..."

"సార్! మీరు మీ టీవీ వాల్యూం కొంచెం తగ్గించండి... లేకపోతే లైను కట్టయిపోతుంది" అంది వయ్యారంగా పళ్ళశ్రీ మూతి ముందుకు





చాపి సున్నాలా చుట్టి.

"ఆఁ ఓకేనండీ... ఇంతకీ అబ్బాయి ఏమిటో అని అడుగుతున్నానండీ...."

"సాఫ్ట్‌వేరండీ... సాఫ్ట్ వేర్!" అరిచాడు.

"సా....ఫ్ట్ వేరా...! ఇంక సంసారమేం చేత్తాడండీ? ఇరవైనాలుగుగంటలూ ఆ దబ్బా ముందు కూర్చుని ఏదో ఒకటి టక్కూ... టిక్కూమని నొక్కుకోవడం తప్ప..."

"ఏమిటీ అంటున్నారు?"

"అబ్బే! ఏమీ లేదులెండీ... అయితే...." అంటూ ఇంకా ఏదో అడుగుదామనుకుంటుండగా బ్రేకింగ్‌న్యూస్ 'వయస్సు ముదిరిపోతున్నా ఎంతకీ పెళ్లి కాకపోవడంతో బుడబుక్కలనగర్ లోని ఓ కుర్రాడికి అమెరికాలో ఉన్నాడంటూ... సాఫ్ట్ వేర్ ఇంజనీరంటూ మోసం చేసి పెళ్ళి చేయబోయి లంబా లంబా టీవీ బృందానికి దొరికిపోయారు' అంటూ క్రింద స్క్రోలింగ్ అవ్వడం చూసి కంగారుగా ఫోన్ కట్ చేసేసాడు సత్తిబాబు.

"కత్తిబాబు గారూ... సారీ! సత్తిబాబు గారూ!! పాప వివరాలుచెప్పండి సార్... హలో... హలో...సార్...చూడమ్మా! అట్నుంచి రిప్లై ఏమీ రావడం లేదు..."

"అయ్యో! కాల్ కట్టయి పోయిందండీ.... సర్లెండి... మరో కాల్ వచ్చేలోపు మీ అబ్బాయి గురించి ఏమైనా...."

"తప్పకుండానమ్మా... మా అబ్బాయి గురించి గొప్పలు చెప్పుకోకూడదు కానీ వాడెంత అదనీ.. వాడెంత ఇదనీ... అంది అలివేలు



గొప్పగా చేతులూపుకుంటూ.

"అదనీ ఇదనీ అంటే... సర్లెండి... తర్వాత చెప్పుదురుగానీ... మరో కాలర్ లైనులో ఉన్నారు. ముందుగా వారితో మాట్లాడుదాం! సార్.. చెప్పండి..".

"నాపేరు ఆచారి! మా చిన్నదాని పేరు గోదారి!... మేముండేది అనకాపల్లి... చెయ్యాలనుకుంటున్నాము దానికో పెళ్ళి..." చెప్పాడు అదోరకం స్లాంగుతో.

'ఈయనగారెవరో రైమింగ్ రైటర్‌లా ఉన్నాడు. ఎవరైనా చేసేది ఒకపెళ్ళే.ఆ ఒక పెళ్ళీ కూడా చేయలేకే కదా మాకీ తిప్పలు.' అనుకుని, "మావాడు అమెరికాలో ఉంటున్నాడు. సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. నెలకి ఐదువేల డాలర్లు సంపాదిస్తున్నాడు. మన కరెన్సీతో పోల్చుకుంటే నాలుగైదు లక్షలుంటాయి. అమ్మాయి పాస్ పోర్ట్ ... వీసా మేమే చూసుకుంటామూ...." అంటూ గబగబా చెప్పేసాడు అప్పారావు కూడా అదే స్లాంగుతో మరలా ఫోన్ ఎక్కడ కట్టయిపోతుందోనని.

"చాలా బాగుంది! ఇంతకీ అబ్బాయి డేట్ ఆఫ్ బర్త్ ఎంతో చెప్పారు కాదు."

డేట్ ఆఫ్ బర్త్ చెప్పడం ఇష్టం లేక...

"వాడు... వాడు... అలివేలూ ! యాండీ... నొప్పులంటూ నువ్వు గోల పెట్టింది... దివిసీమ ఉప్పెన నాడే కదే.!!'

"ఆఁ! ఆఁ...దివిసీమ ఉప్పెన నాడు పుట్టాడండీ." అన్నాడు దివిసీమ ఉప్పెన ఎప్పుడొచ్చిందో ఈ కాలం వాళ్ళకు ఎలాగూ తెలీదు కదా అని.

"దివిసీమ ఉప్పెన నాకెందుకు తెలీదు! అక్కడ ఆరు...ఇక్కడ ముప్పై మూడు... మొత్తం కలిపి ముప్పై తొమ్మిదన్నమాట. నేను ఆ వయసు వచ్చేసరికి నల్గురు బిడ్డలకు తండ్రినయ్యాను. మరి మీ వాడికి ఇప్పటివరకూ పెళ్లెందుకు చేయలేదో... బాహా ముదిరిపోయుంటాడు సుమీ..."

"అదేమీ లేదండీ.. చూడండి అబ్బాయి ఫోటో.. ఇదిగో..." ఫోటో చూపించాడు అప్పారావు.

ఆచారి ఫోటో చూడటం మానేసి బ్రేకింగ్ న్యూస్ 'ఆల్రెడీ అమెరికాలో తెల్లదొరసానితో గ్రంథం నడుపుతూ...ఓ కేరళా కుట్టీతో జత





కట్టి... మరో తెలుగమ్మాయితో పెళ్ళికి సిద్ధ పడిన యువకుడికి దేహశుద్ధి చేసిన మహిళా సంఘాలు..' అంటూ స్క్రోలింగ్ అవ్వడం చూసి ఫోన్ కట్ చేసేసాడు ఆచారి.

"హలో! హలో... అయ్యో! దేవుడా.. నా కొడుక్కి ఇక పెళ్లయ్యే యోగం లేనట్టుంది. లైను కలుస్తోంది... మాట్లాడుతున్నారు... ఇంతలో కట్ అయిపోతుంది..."

"కంగారుపడకండి సార్! మరో కాలర్ లైనులో ఉన్నారు. వారితో మాట్లాడుదాం... సార్! నమస్కారమండి పెళ్ళి కొడుకు తల్లి తండ్రులతో మాట్లాడండి... దయచేసి మీరు టీవీ చూడకుండా మాట్లాడండి సార్! లేకపోతే లైను కట్టైపోతోంది.."

"లైను కట్టవడం లేదు పల్లశ్రీ గారూ... కట్ చేస్తున్నారు..."

"హలో... సార్.. ఎవరు సార్.. మీరు?" అంది పల్లశ్రీ ఈసారి పళ్ళు కనపడకుండా కేవలం గుడ్లు మాత్రమే మిటకరిస్తూ.

"నేను అచ్చిబాబుని! ఫ్రమ్ అమెరికా..."

"ఓమ్! వాట్" అంది పల్లశ్రీ ఆశ్చర్యంగా కుర్చీలోంచి లేచి పడుతూ.

"అచ్చిబాబు! నాన్నా... నువ్వా! నువ్వీ లైను లోకెలా వచ్చావు నాన్నా?" అన్నాడు అప్పా రావు కూడా ఆశ్చర్యంగా.

"వచ్చాను నాన్నా! మీరు ఆ టీవీ స్టూడియో లోంచి బయటకు వచ్చేయండి నాన్నా! మీ లైవ్ ప్రోగ్రాం అవుతూండగా ఒకదాని తర్వాత ఒకటి... ఒకదాని తర్వాత ఒకటి వస్తున్న బ్రేకింగ్ న్యూస్‌లు చూడండి నాన్నా..."

"ఏం...ఏమైందీ !?" అన్నారు ముగ్గురూ ఒకేసారి.

"ఛస్! యెదవ జన్మ! నాకు పెళ్ళీ వద్దూ... గిళ్ళీ వద్దు... ఇక్కడే ఇలాగే... బేర్..." అంటూ ఫోన్ పెట్టేసాడు.

"బాబూ! అచ్చీ... అచ్చీ... అయ్యో ఫోన్ పెట్టేసాడు... ఏం బ్రేకింగ్ న్యూసులూ..." అడి గాడు అప్పారావు పళ్ళశ్రీని.

"ఏమో నాకూ అదే అర్థం కావడం లేదు.. అంకుల్! కంగారు పడకండి. మరో కాలర్ లైనులో ఉన్నారు. వారితో మాట్లాడదాం. "

"ఏం కాలరోనమ్మా! ఇక్కడ నూటరొండు కొట్టేసుకుంటుంది." అన్నాడు అప్పారావు నీర్సంగా.

"హలో... చెప్పండి..." అంది పళ్ళశ్రీ.


"కాయ్... కాయ్.. బెండకాయ్..."

"హలో!... ఎవరూ? ఎవరు మాట్లాడేది... ఏమిటీ అంటున్నారు...?"

''అప్పారావుగారికి... అలివేలుగారికీ తెలుసు లెండి. మావయ్యా...అత్తయ్యా... నేను అనంత లక్ష్మిని. ఏమీ లేదు?... కాయ్...కాయ్... అమెరికా బెండకాయ్! అంటున్నాను? ఇహి హిహి... హిహిహి..." అంటూ ఠపీమని ఫోన్ పెట్టేసింది.

స్టూడియోలో అప్పారావు, అలివేలు పాలి పోయిన ఒకరి మొఖాలు ఒకరు చూసు కున్నారు.

పళ్ళశ్రీ కంగారుగా కిందా మీదా పడిపోతూ "తెలుగింటి అమ్మాయిలకు అమెరికా అబ్బా యిలతో లైవ్‌లో పెళ్ళి కార్యక్రమానికి అర్థం టుగా ఓ 'బ్రేక్' " అంది. బ్రేకింగ్ న్యూసులు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి.







ఇరగదీసిన ఇంటర్‌నెట్

శ్రీనివాస రావు వైద్యుల
7702715055

"ఏమండీ! ఏమండీ! భర్తని పిలుస్తున్నాననుకొని ఓ పొలికేక పెట్టింది వాసంతి. వరండాలో వాలు కుర్చీలో వాలి పొద్దున్నే పేపర్ 'నమిలేస్తున్న' ముకుందానికి వినబడేలా!

"ఏంటా గావుకేకలు! ఏం జరిగిందసలు!" అంటూ అంతే విసురుగా అడిగాడు భార్యని ముకుందం.

"అలాఅంటారేంటండీ! మన చిన్నోడు అమెరికా నుండి వచ్చేవారం వస్తున్నాడు! ఎక్కువ రోజులుండడు. మరి మనం ఇలా నింపాదిగా వుంటే ఎలా? వాడికి పెళ్ళి సంబంధాలు చూడద్దూ?" అనడిగింది వాసంతి.

"అవునవును. నాకు గుర్తే మరి! వాడి దగ్గర్నుండి ఫోన్ రావడం ఆలస్యం. వెంటనే ఇంటర్నెట్‌లో సంబంధాలు వెతికా. ఓ మూడు సంబంధాలు చూసి పెట్టుకొన్నా. వాడు రాగానే పెళ్ళిచూపులు కానిచ్చేద్దాం!..." అన్నాడు ముకుందం.

✦✦✦

వాసంతి, ముకుందాలకు పుత్రరత్నాలిద్దరు. పెద్దవాడు రమేష్ మెడిసిన్ చదివిన "గుండెలు తీసిన బంటు". అదేనండీ 'హార్ట్ స్పెషలిష్ట' య్యాడు. తన సహధ్యాయ ఉషాబాలను వలచి, ఆమెచే తనను వలపించుకొని మరీ ప్రేమ పెళ్ళి చేసుకొన్నాడు. ఇద్దరూ డాక్టర్లే కాబట్టి కట్నం ప్రసక్తి లేకుండా పెద్దల అనుమతితో ఆనందంగా సాగిపోతోంది వారి వైవాహిక జీవితం. ఇక మిగిలింది చిన్నోడు సతీష్. వాడు కంప్యూటర్‌లో ఎడ్వాన్స్‌డ్ కోర్సులేవో చేసి అమెరికాలో ఐటి రంగంలో స్థిరపడ్డాడు. ఇప్పుడు సతీష్ పెళ్ళి కావలసి వుంది.

✦✦✦

అనుకున్న రోజు రానే వచ్చింది. చిన్నోడు సతీష్ (మరీ చిన్నోడు కాదులేండి. వయస్సు దాదాపు ముప్పై ఏళ్ళుంటాయి). ఫ్లయిట్ దిగడమేమిటి చకచకా వెంటవెంటనే పెళ్ళి చూపులు అరేంజ్ అయిపోయాయి.



మొదట చూసిన పిల్ల 'మనాషా'లో వాసంతి అబ్జర్వ్ చేసిందేంటంటే మనాషాలో 'మనీ' తక్కువ 'షాకు' (అదేనండీ షోకు) లెక్కువనీ! అందుకే ఈ సంబంధంపై పెళ్ళి కుమారుడి బృందం 'ఏకాభిప్రాయాని'కి రాలేకపోయారు.

ఇక రెండవ సంబంధం. అమ్మాయి బాగానే వుందనిపించి, సంబంధం దాదాపు ఖాయం చేసే దశలో పెళ్ళికూతురు సౌజన్య బి.టెక్ పాసయి భాగ్యనగరంలో హైటెక్ సిటీలో ఎమ్.ఎన్.సి.లో జాబ్‌చేస్తున్న అధునిక భావాలున్న యువతి. కాబట్టి ఆడపెళ్ళి వారు మన హీరోగారి డాలర్ సర్టిఫికెట్ (అదేనండీ శాలరీ సర్టిఫికెట్ అమెరికన్ డాలర్స్‌లో) హెచ్. ఐ.వి పాజిటివ్ వగైరా సూచించే "ఇండియన్ మెడికల్ సర్టిఫికెట్" అడిగారు.

మనవాడి శీల, సంపదలను కించబరిచే (!!) ఆ డిమాండ్లకు తల ఒగ్గిన పెళ్ళి కుమారుడి బృందం ఈ సంబంధాన్ని కూడా 'విటో' చేసింది.

ముచ్చటగా మూడో సంబంధం 'సౌగంధి' రూపవతే కాదు. విద్యావతి కూడా. పిల్ల, పిల్ల తాలుకూ సిరి సంపదలు నచ్చటం, పెళ్ళి కుమారుడి పట్ల ఎటువంటి శంకలు, సంశయాలు లేకపోవటం వల్ల జాతకాలు కూడా చూడపనిలేకుండా వివాహ శుభకార్యం ఆఘమేఘాల మీద పూర్తి చేద్దామనుకున్నారు.

ఈ హడావిడి పెళ్ళికి కనీసం దగ్గర బంధువులను కూడా పిలవలేని పరిస్థితి. ఒకవేళ పిలిచినా మన ప్రాంతాలలో ప్రస్తుతం వివిధ కారణాలరీత్యా నెలకొన్ని ఆందోళనకర పరిస్థితుల వల్ల వాళ్ళు సుదూర ప్రాంతాలలో వున్న తమతమ ఊళ్ళనుండి రిజర్వేషన్ లేకుండా ప్రయాణం చేయలేని పరిస్థితి! కింకర్తవ్యమ్!

అద్దెకు కార్లు, షామియానాలు మాట్లాడుకున్నట్లే. బంధుమిత్రులను, ముత్తైదువులను హుషారు చేసే కుర్రకారును 'మాట్లాడి' బ్రోకర్స్ ద్వారా ఎరేంజ్ చేసుకోవడమే. ఆ ప్రయత్నాలలో పడ్డారు మన పెళ్ళివారు.

సిటీలో కాస్ట్‌లీయస్ట్ మ్యారేజ్ హాల్ బుక్ చేయబడినది. సతీష్, సౌగంధిల వివాహం అట్టహాసంగా జరుగుతోంది. పెళ్ళి సందడి మొదలైంది.

"కెవ్ కేక! నా సామిరంగ కెవ్ ... కేక ..." ఈ గోల పాటేంటి? ఎవరు పెట్టారు. చక్కగా ఏ భక్తి పాటో పెట్టకుండా. ఓ 'పూర్వసువాసిని' సణుగుడు.

"శునకం! శునకం! ... నా పేరే కనకం" కొంటెగా హమ్ చేస్తున్నడో కుర్రాడు. "అరేయ్ ఎవర్రా? నా మోస్ట్ ఫేవరేట్ బెస్ట్ ఐటమ్ సాంగ్‌ని ఖూనీ చేస్తోంది? మర్డర్ చేసేస్తా నా 'ఖూనీకోరు'ని. జాగ్రత్త ..." హుంకరించాడు బాచి మామయ్య.



"పట్టుపంచె బరువుట. పైగా కట్టుకోవడం రాదంటున్నాడు పెళ్ళి కొడుకు ఏం చెయ్య మంటారు" ప్రశ్నించాడు హడావుడిగా మగ పెళ్ళి వారి బంధువొకడు.

కోపంగా "గోచీ కట్టుకొని తగలడమను వెధవని" అని అతికష్టం మీద నోరు పెగలించాడు పెళ్ళి కొడుకు తండ్రి.

సాంప్రదాయబద్ధంగా పెళ్ళివారి పిలుపు నందుకొనీ పెళ్ళిళ్ళ రిజిస్ట్రార్ వచ్చాడు. స్వాగత సత్కారాలయ్యాక సతీష్, సౌగంధిల వివాహం రిజిష్టర్ చెయ్యబడింది.

పెళ్ళి తంతు ముగిశాక నెక్స్ 'ఇంపార్టెంట్' ఐటమ్ "శోభనం".

సిటీలోకెల్లా కాస్ట్‌లీయస్ట్ ఫైవ్ స్టార్ హోటల్ లో నవదంపతులకు 'సూట్' బుక్ చేయబడింది. ఎప్పుడెప్పుడా అని నవదంపతులు ఎదురుచూసే శుభముహూర్తం రానే వచ్చింది.

పెళ్ళికళ నవదంపతులకే పరిమితమై 'హోటల్ సూట్'ని చేరింది.

మొదటి రాత్రి నవదంపతుల నడుమ పలకరింపులు, పరిచయ వాక్యాలు, తదుపరి కార్యక్రమాలు జరిగిపోయాయి.

రెండవరోజు వివిధ అంశాలపై భార్యభర్తల పరస్పర అభిప్రాయాలు కలబోత, వడపోతల పర్యవసానంగా అభిప్రాయ భేదాలు పొడ చూపడం, అమెరికన్ కల్చర్, ఇండియన్ కల్చర్‌తో క్లాష్ అవడం. దంపతులిద్దరూ విధ్యాధికులే కావడంతో ఎవరికి వారు తమ తమ అభిప్రాయాలకు, అభిరుచులకు మాత్రమే అత్యంత ప్రాధాన్యతమివ్వడంతో వారిద్దరి నడుమ సామరస్యం కరువైంది.

మూడవరోజు పరిస్థితి శృతిమించింది. ఇరు కుటుంబాల పెద్దల జోక్యం కూడా ఫలించలేదు. దగ్గర బంధువులను ఫోన్ ద్వారా సంప్రదించినా వారు ఏమి చేయలేకపోయారు.

ఫలితం సతీష్ సౌగంధిలు'తత్కాల్' విడాకుల కోసం లాయర్ దగ్గరకు పరిగెత్తారు.

ఈ రోజుల్లో పిల్లలు, పెద్దల మధ్య అవగాహన లేని పెళ్ళి సంబంధాలు, పెళ్ళికి ముందు ఇరువైపులా పూర్వాపరాలు వివరించకుండా, జాతకాలు చూపించుకోకుండా మ్యారేజి బ్యూరోలని ఇంటర్నెట్‌లకి ఆశ్రయిస్తే అవి పెళ్ళి సంబంధాలు చూపిస్తాయి గానీ 'ఇగో క్లాషెస్'ని తదితర సమస్యలను పరిష్కరించలేవు కదా! ఏమైనా ఇంటర్నెట్ ఇరగదీసింది మరి!







"యస్ చెప్పండి! మీ పేరు, వయస్సు" అన్నాడు మ్యారేజి బ్యూరో మేనేజరు వచ్చిన రాఘవరావు గార్ని చూసి.

"నా పేరు రాఘవరావు. వయస్సు 52 సం॥లు."

ఇంతలో ఒకావిడ ఆ కేబిన్ లోనికి వచ్చింది.

"యస్ కూర్చోండి. మీ పేరు వయస్సు చెప్పండి" అన్నాడు మ్యారేజి బ్యూరో మేనేజరు.

"నా పేరు రాధ, వయస్సు 40 సం॥లు".

"ఓకే! ఓకే. జస్ట్ పది నిమిషాలు వెయిట్ చేయండి." తరువాత మీ వివరాలు తీసు కుంటాను" అన్నాడు. మ్యారేజ్ బ్యూరో యజమాని రామలింగం.

ఈ మ్యారేజ్ బ్యూరో పేరు మా ఇలవేలుపు కనక దుర్గమ్మ పేరే పెట్టాము. ఈ మ్యారేజి బ్యూరోలో ఒక్కసారి నమోదు చేసుకుంటే మాస్టాఫ్ మా ఇలవేల్పు కనక దుర్గమ్మ అంతా చూసుకుంటారు. ముందీ మా బ్యూరో తరపున మీ ఫొటో ఒక్కటి తీసు కుంటాము. దానికి వేరే చార్జీలు ఏమీ తీసు కోము. ముందు మీరు ఒక్క ఫొటో తీసుకోండి. ఇక్కడే మా ఆఫీసులో స్టూడియో ఉంది" అంటూ అతని ఆఫీస్ క్లర్క్ బాబూరావును పిలిచి రాఘవరావు గార్ని స్టూడియో లోనికి పంపించాడు.

రాఘవరావు స్టూడియోలోనికి వెళ్ళగానే బయట వున్న రాధగార్ని పిలిచి "రాధగారూ కూర్చోండి" అంటూ కూర్చీలో కూర్చోబెట్టి.

"చెప్పండి మేడమ్. మీకు ఎటువంటి అబ్బా యిలు కావాలో చెప్పండి. కట్నం ఎంతిస్తారు. మీకు ఎలాంటి వారు కావాలి?" అంటూ ఆమె ను ఏమీ చెప్పనీయకుండా ప్రశ్నలు వర్షం కురిపించసాగారు.


ఇంతకు ఫోటో తీయించుకున్న రాఘవరావు ఆ ఆఫీసు క్యాబిన్‌లోనికి వచ్చాడు.

అతని రాకను గమనించి అక్కడ కూర్చున్న రాధను చూసి–

"రాధగారూ! ముందు మీరు మా ఫొటో స్టూడియోలో ఒక్క ఫొటో తీసుకోండి. ఆ తర్వాత అన్ని విషయాలు మాట్లాడుకుందాం" అంటూ రాధగార్ని అతని కర్క్ బాబూరావ్‌తో పంపించాడు.

"ఆ! చెప్పండి రాఘవరావు గారు. ఇప్పుడు మీకు ఎలాంటి సంబంధం కావాలి. ఏ మాత్రం కట్నం కావాలి. అమ్మాయి ఎలా ఉండాలని అనుకుంటు న్నారు" అన్నాడు రామలింగం కళ్ళజోడు పైకెగరేస్తూ.

అప్పుడు రాఘవరావుగారు "అమ్మాయి సుమారు 20 నుంచి 25 సంవత్సరాలు ఉండాలి... కొంచెం ఉన్నతమయిన కుటుంబం నుంచి వచ్చి నదై ఉండాలి. అమ్మాయి నచ్చితే పేరు బలాలు నప్పితే కట్నకానుకలు తరువాత చూసుకుందాము. వయసు కాస్త అటూ ఇటూ అయినా పర్వాలేదు. ఇదిగో అడ్వాన్సు. పెళ్ళి సెటిల్ అయిన తర్వాత మిగతా మీ పర్సంటేజ్ యిస్తాను" అంటూ జేబులోనుంచి



కొంత డబ్బు తీసి అడ్వాన్సు ఇచ్చి బయటకి వెళ్ళిపోయాడు రాఘవరావు.

ఇంతలో లోపలినుంచి వచ్చిన రాధను చూసి మేనేజరు రామలింగం ఆమెను కూర్చో మని కళ్ళతో సైగ చేసి-


"ఏం కలికాలం అమ్మా! ఈ రోజుల్లో మొగుడు కోసం అమ్మాయిలే రోడ్డున పడడ మంటే యిదే" అంటూ... "ఇంతకీ మీకు ఏ టైపు అబ్బాయి కావాలి. వయస్సు కొంచెం అటూ ఇటూ అయినా పర్వాలేదా? ఇప్పుడే ఒకతను వచ్చాడు. కట్నం గురించి కొంచెం తక్కువైనా పర్వాలేదన్నాడు. ఇందాక మీరు అతన్ని సరిగ్గా గమనించలేదనుకుంటాను. అతని ఫొటో సాయంత్రానికల్లా రెడీ అవు తుంది. అతన్ని మీకు సెటిల్ చేస్తాను. కాస్త కమీషను ఎక్కువ అవుతుంది. ఓకేనా.... అయినా ఇంత వయస్సు వచ్చిన తరువాత మీరు ఓకే అనక చస్తారా? నా బొంద. ఓకే. ఓకే అతన్నే మీకు సెటిల్ చేస్తాను." అన్నాడు మేనేజరు రామలింగం.


ఇదంతా విన్న రాధ "ఏం మేనేజరుగారు తిక్కతిక్కగా ఉందా? ఒళ్ళెలా ఉంది? నాకు పెళ్ళి చేస్తావా? నాకు అబ్బాయిని చూశావా? నీకెంత ధైర్యం? నా కుతురికి మంచి పెళ్ళి సంబంధం చూడమని చెప్పడానికి వస్తే నాకే పెళ్ళి సంబంధం చూస్తావా?" అంటూ నాలుగు లెంపకాయలు లాగింది.


ఇంతలో తన చేతి కర్ర మరచిపోయిన రాఘవరావు మరలా ఈ పెళ్ళిళ్ళ బ్రోకరు ఆఫీసుకు వచ్చి లోన జరుగుతున్న తతంగం చూసి- "ఏం మేనేజరు నాకు ఇందాక అను మానం వచ్చింది. మా అబ్బాయి ఫొటో తీసు కోకుండా నా ఫొటో తీయించాడేమిటా? అని కాని ఇక్కడ పెళ్ళికొడుకుల ఫొటోతో పాటు వాళ్ళ తల్లిదండ్రుల ఫొటోలు తీసుకుంటారు కాబోలు అనుకున్నాను. ఇదా సంగతి" అంటూ అతనికి ఇచ్చిన అడ్వాన్సు తీసుకొని గట్టిగా చీవాట్లు పెట్టి రాధగారితో పాటు బయటకి వచ్చి ఆమె వివరాలు తీసుకొని తన అబ్బాయి వివరాలు ఆమెకి ఇచ్చి రాఘవరావు అబ్బాయికి రాధ కూతురికి పెళ్ళి చేశారు.

హైటెక్ పెళ్ళి సందడి

కామేష్









అమెరికా అబ్బాయి... ఆంధ్రా అమ్మాయి

యమ్. వి. జె. భువనేశ్వరరావు
9290072130

"నాన్నా... నాకు విమాన టిక్కెట్టు వచ్చే నెలలో తక్కువ రేటుకి దొరుకుతోంది. అమెరికా నుండి ఇండియా రావటానికి, తిరిగి వెళ్ళడానికి కలిపి... కేవలం ముప్ఫైవేల రూపాయలు. ఇలాంటి గోల్డెన్ ఛాన్స్ మరలా రాదు. అందుకని ..."

"అందుకని..." ఆతృతగా అడిగాడు అమెరికా నుండి ఫోన్ చేసిన కొడుకు కామేష్‌ని తండ్రి సుబ్బారావు.

" ....అందుకని... ఎప్పట్నుంచో మీరు గోల పెడుతున్నారు కదా, పెళ్ళి చేస్కోమని. ఆ అమ్మాయి వివరాలిస్తే ఇద్దరికీ కలిపి టిక్కెట్టు బుక్ చేసేస్తాను..." ఉత్సాహంగా చెప్పాడు కామేష్.

"ఏంట్రా... ఇదేమైనా బావుందా? అమ్మాయిని చూడలేదు. పెళ్ళి చూపులు జరుగలేదు. నిన్ను వాళ్ళు చూడకుండా నువ్వు అమ్మాయిని చూడకుండా పెళ్ళి ఎలా జరిగి పోతుందను కుంటున్నావ్ ..." కోపంతో ఊగిపోయాడు సుబ్బారావు.

"అది కాదు నాన్నా! అమ్మాయి సంగతి మీరే నిర్ణయించండి. అమ్మాయి ఎలాగున్నా నాకు అభ్యంతరం లేదు, ఉండదు. అమెరికా రేంజ్‌లో కట్నకానుకలు ఇచ్చే వాళ్ళయితే చాలు ..."

"సరే! మాకు అమ్మాయి ముఖ్యం కాదు. కట్నం గట్టిగా ఇస్తే చాలు. మా వాడు పెళ్ళి చేస్కోవడానికి సిద్ధం అన్జెప్పి ఆ పెళ్ళిళ్ళ పేరయ్యని ఈ పనికి పురమాయిస్తానులే ...".

తండ్రికున్న క్లారిటీకి ఉబ్బితబ్బిబ్బుయిపోయాడు కామేష్.

✦✦✦

